పెన్ పవర్
ఉభయ గోదావరి
కాకినాడ । డా॥ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ । తూర్పు గోదావరి । పశ్చిమ గోదావరి । ఏలూరు

# ముందస్తు చర్యలు చేపట్టాలని కలెక్టర్లను ఆదేశించిన సీఎం

నదీ పరివాహక ప్రాంతాల్లో వరద ఉధృతి పెరుగుతుంది.



**అమలాపురం పెన్ పవర్, స్టాఫ్ రిపోర్టర్,జూలై 19:** ఒక ప్రక్క అఖండ గోదావరి నది ఎగువ పరివాహక ప్రాంతాల నుండి భారీగా వస్తున్న వరద మరోపక్క అల్ప పీడన ప్రభా వంతో కురుస్తున్న భారీ వర్షాలు మూలంగా గోదావరి నది పరివాహక ప్రాంతాలలోని 6 జిల్లాలలో వరద ఉధృతి పెరుగుతోందని కావున అధికారులు అప్రమత్తమై సహాయక చర్యలకు అవసరమైన ముందస్తు చర్యలను చేపట్టాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జిల్లా కలెక్టర్లను ఆదేశించారు.. శుక్రవారం రాష్ట్ర ముఖ్యమంత్రి అమరావతి నుండి వివిధ జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి భారీ వర్షాలు గోదావరి వరదలకు సంబంధించి సహాయక చర్యలపై జిల్లా కలెక్టర్లకు దిశా నిర్దేశం చేశారు ఈ సంద ర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ విపత్తులు,వరదలు అనేవిచెప్పి రావని వాటిని అధిగమించి ప్రాణ ఆస్తి నష్టాలను తగ్గించేందుకు ముందస్తు జాగ్రత్త చర్యలు తప్పనిసరిగా తీసుకోవాలని కలెక్టర్లను ఆదేశించారు. గోదావరి ఏటిగట్టు మరియు పెద్ద పెద్ద చెరువుల గట్లు బలహీనంగా ఉన్నచోట బలోపేతం చేయాలని సూచించారు. అదేవిధంగా ఇసుక బస్తాలు సిద్ధం చేసి గండ్లు పడకుం డా చర్యలు చేపట్టాలన్నారు. నిత్యం పెట్రోలింగ్ నిఘా ఉంచాలని ఆయన సూచించారు. సిబ్బంది అందరూ వరదలను సమర్థవంతంగా ఎదు ర్కొనే దిశగా సన్నద్ధం కావాలన్నా రు. నిత్యవసరాలు ముంపు ప్రభా విత గ్రామాలలో చౌక ధర దుకాణా నిల్వలు ఉంచాలని, అదేవిధంగా అత్యవసర వైద్య సేవల నిమిత్తం ఔషధాలను వైద్యులను అందు బాటులో ఉంచు కోవాలన్నారు. రాష్ట్ర ఉన్నత స్థాయి అధికారులు మార్గదర్శకాల ప్రకారం జిల్లా కలెక్టర్లు వరద సహాయక చర్యలపై కార్యా చరణ రూపొందించి ఆచరించాలని ఆయన సూచించారు. గోదావరి నది పరివాహక ఎగువ ప్రాంతాలలో వర్షపాతాలు వివరాలు తెలుసుకునే మెకానిజం జిల్లా కలెక్టర్లకు ఉండాల న్నారు. అధికారుల యొక్క అనుభ వాలను అంతర్ జిల్లాల సమన్వ యంతో వరదలను సమర్థవంతంగా ఎదుర్కొని ప్రాణ ఆస్తి నష్టాలకు తావులేకుండా సహాయక చర్యలు పూర్తిస్థాయిలో చేపట్టాలన్నారు. పక్కా కార్యాచరణ ప్రణాళికలతో ఎటువంటి అవాంఛనీయ సంఘట నలకు తావు లేకుండా ప్రణాళిక బద్ధంగా వ్యవహరించాలని ఆయన కలెక్టర్లకు స్పష్టం చేశారు. ఈ కార్యక్ర మంలో జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ జిల్లా పోలీస్ సూపరిండెంట్ బి కృష్ణారా వు, జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్ నుపూర్ అజయ్, అడ్మిన్ ఎస్పీ ఎస్ కాదర్ భాషా పాల్గొన్నారు.

## మద్దూరులంకలో పర్యటించిన జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి



**కొవ్వూరు, పెన్ పవర్, జులై 19:** శుక్రవారం ఉదయం కొవ్వూరు మండలం మద్దూరులంకలో వరద ప్రాంతాల్లో సబ్ కలెక్టరు అశు తోష్ శ్రీవాత్సవ్ తో కలెక్టర్ పి.ప్రశాంతి పర్యటన చేశారు.

మద్దూరులంక గ్రామంలో పర్యటన సందర్భంలో గ్రామస్థులతో కలెక్టర్ పి.ప్రశాంతి మాట్లాడుతూ వరద ఉదృతి ఎక్కువగా ఉందని, చేపల వేటకు గాని, గోదావరి నదిలోకి గాని వెళ్లవద్దని విజ్ఞప్తి చేశారు. మద్దూరులంక గ్రామంలో బలహీనంగా ఉన్న గట్టును పరిశీలించి, వరద నీరు గ్రామంలోకి రాకుండా అడ్డులు ఏర్పాటు చేసి, వరద నీటిని నియంత్రించాల్సి ఉందన్నారు. అధికారులు సూచించే సూచనలు పాటించి సహకరించాలన్నారు. పై ప్రాంతంలో వర్షాలు తగ్గి గోదావరికి వరద నీరు తగ్గే వరకు మొదటి ప్రమాద హెచ్చరిక కంటే ముందుగానే పునరావాస కేంద్రానికి తరలిస్తే అందుకు ప్రజలు సహకరించాలని పేర్కొన్నారు. పంట పొలాల్లో నీరు నిలిచి ఉంటే బయటకు పంపే ఏర్పాట్లు చేసుకోవాల్సి ఉందన్నారు. పునరావాస కేంద్రంగా గుర్తించిన స్కూల్ భవనం వివరాలు తెలుసుకున్నారు. భవనం నూతనంగా నిర్మించడం జరిగిందని, పునరావాసం కోసం అనువుగా ఉంటుందని అధికారులు వివరించారు.

## విపత్తులను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలి

### కలెక్టర్లతో జూమ్ కాన్ఫరెన్స్ లో సీఎం చంద్రబాబు

### హాజరైన జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ సగిలి



**కాకినాడ.పెన్ పవర్ జులై 19 :** బంగాళాఖాతంలో ఏర్పడిన తుఫాను కారణంగా జిల్లా అధికారులను అప్రమత్తం చేసేందుకు శుక్రవారం ఉండవల్లి ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయం నుంచి గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు రాష్ట్ర ఉన్నత స్థాయి అధికారు, అన్ని జిల్లాల కలెక్టర్లతో జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు. ఈ జూమ్ కాన్ఫరెన్స్ కు కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ సగిలి..అధికారులతో కలిసి హాజరయ్యారు.
విపత్తులు సంభవించినప్పుడు తిసుకోవలసిన చర్యలు, ప్రాణ, ఆస్తి నష్టం వాటిల్లే కుండా చూడటం, ఇబ్బందులు అధిగమించేందుకు అనుసరించాల్సిన విధానం, బలహినంగా ఉన్న ఎటి గట్లను ముందుగానే గుర్తించడం,

-4 లో





దేవీపట్నం మండలంలో పరవళ్లు తొక్కుతున్న గోదావరి వరద .

**దేవీపట్నం,పెన్ పవర్,జూలై19:** గోదావరి నది ఉగ్రరూపం దాల్చింది.లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి. పొలాలు, రోడ్లు నీట మునిగాయి.ప్రసిద్ధ పుణ్యక్షేత్రం వరద నీటిలో చిక్కుకుంది. దేవీపట్నం మండలంలో శుక్రవారం గోదావరి నది ఉగ్రరూపం దాల్చింది. ఉదయం నుంచి నీటిమట్టం క్రమేపీ పెరుగుతూనే ఉంది. దండంగి వాగులో 12 అడుగులకు పైగా నీటిమట్టం చేరుకుని అత్యంత ప్రమాదకరంగా మారింది. దండంగి గ్రామం చుట్టుపక్కలంతా గోదావరి వరదనీరే కనిపిస్తుంది. దండంగి నుంచి రావిలంక వెళ్లే ప్రధాన రోడ్డు పూర్తిగా జలమయం అయిపోయింది. ఈ రోడ్డుపై మూడు అడుగుల మేర నీటి ప్రవాహం సాగుతుంది. ఇటువైపు ఎవరు ప్రయాణించకూడదని అధికారులు ఇప్పటికే హెచ్చరికలు జారీ చేశారు. గొందూరు గ్రామం నుంచి ప్రసిద్ధ పుణ్యక్షేత్రం గండి పోచమ్మ ఆలయానికి వెళ్లే ప్రధాన రోడ్డు వరద ముంపులో ఉంది. అమ్మవారి ఆలయం వరద నీటిలో చిక్కుకుంది. సగానికి పైగా అమ్మవారి ఆలయం గోదావరి వరద నీటిలో ఉందని, అమ్మవారి ఆలయ చుట్టుపక్కల ప్రాంతం అంతా నీటితో నిండిపోయిందని దేవస్థాన అధికారులు చెప్పారు. గోదావరి వరద ఉధృతి ఎక్కువగా ఉన్న కారణంగా ఇటువైపుకి ఎవరూ రాకూడదని తెలిపారు. ఆలయ సమీపంలో వివిధ వ్యాపారాలు చేసేందుకు వేసుకున్న షాప్స్ లోకి వరద నీరు చేరడంతో వ్యాపారస్తులు అక్కడి నుంచి సురక్షిత ప్రాంతాలకు తరలి వెళ్లారు. ఇక్కడ అన్ని దుకాణాల్లోకి వరద నీరు ప్రవేశించింది. స్నానాల రేవు వద్ద నుంచి బోట్ పాయింట్ వరకు గోదావరి వరద ఉధృతి మరింత ఎక్కువగా ఉందని ఈ ప్రాంతాల వైపుకు ఎవరూ దిగకూడదని దేవస్థాన అధికారులు హెచ్చరికలు జారీ చేశారు. ఇప్పటికే తుఫాను ప్రభావం, గోదావరి నదికి వరదల కారణంగా పాపికొండల విహారయాత్రను అధికారులు నిలిపివేశారు. వాతావరణ పరిస్థితులు అనుకూలించేంతవరకు పర్యాటక బోట్లు గోదావరి నదిలో ప్రయాణించవని అధికారులు స్పష్టం చేశారు. దేవీపట్నం మండల ప్రాంతంలో ఎక్కడ చూసినా గోదావరి వరద పరవళ్ళు తొక్కుతుంది.

## గోదావరి ఉగ్రరూపం... మునిగిన ప్రసిద్ధ పుణ్యక్షేత్రం.



## వరద బాధితుల కోసం కలెక్టర్ సాహస ప్రయాణం

### బురదలో బైక్ పై ప్రయాణం చేసిన కలెక్టర్

**వేలేరుపాడు,పెన్ పవర్,జూలై,19:** పెద్దవాగు వరద ముంపునకు గురైన వేలేరుపాడు మండలం అల్లూరినగర్ వాసులను జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి,ఎస్పీ కొమ్మి ప్రతాప్ శివ కిషోర్ శుక్రవారం పరామర్శించి బాధితుల్లో భరోసాను నింపారు.పెద్దవాగు వరద ముంపునకు గురైనా వేలేరుపాడు మండలం అల్లూరినగర్ వాసులను శుక్రవారం ఎస్పీ కొమ్మి ప్రతాప్ శివ కిషోర్,ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి ఏం.సూర్యతేజ,ఆర్డీఓ కె.అద్దయ్య,వివిధ శాఖల అధికారులతో కలిసి పరామర్శించి,వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ప్రజలను ముఖ్యంగా గర్భిణీలు, చిన్నపిల్లలు,వృద్ధులను అత్యవసరంగా వరద సహాయ కేంద్రాలకు తరలించాలని జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. వరద సహాయక కేంద్రాలలో బాధితులకు భోజన,వసతి సదుపాయాలు కల్పించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.కారు వెళ్లలేని మారుమూల ప్రాంతాలకు బైక్ మీద ప్రయాణించి బాధితులను కలిసి వారి సమస్యలను తెలుసుకుని,వరద సహాయక కేంద్రాలకు రావలసిందిగా కలెక్టర్ వెట్రిసెల్వి విజ్ఞప్తి చేశారు.ఆకస్మిక వరదల కారణంగా ప్రమాదాలు జరగవచ్చని,అందరూ తప్పనిసరిగా వరద సహాయక కేంద్రాలకు రావాలన్నారు. వరదల సమయంలో సహాయక కేంద్రాలే సురక్షితమని ఆమె తెలిపారు.అనంతరం పెదవాగు బ్రిడ్జ్ పై గండి పడిన ప్రాంతాన్ని కలెక్టర్ అధికారులతో

-4 లో



# ఆక్వా రైతుల సమస్యలు సీఎం దృష్టికి తీసుకెళ్తా-మంత్రి సుభాష్

**కాజులూరు,పెన్‌పవర్,జూలై19:**నియోజకవర్గ పరిధిలోని ఆక్వారైతుల సమస్యలను పరిష్కరించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు దృష్టికి తీసుకెల్తానని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. శుక్రవారం నియోజకవర్గ పరిధిలోని ఆక్వా రైతులు తమ సమస్యలను పరిష్కరించాలంటూ మంత్రి సుభాష్ దృష్టికి తీసుకెళ్లారు. దీంతో ఆయన మూడు మండలాల ఫిషరీష్ అధికారులు, ఆక్వా రెతులతో రామచంద్రపురం లైన్స్ కళ్యాణమండపంలో సమావేశం అయ్యారు.ఈ సందర్బంగా మంత్రి మాట్లాడుతూ ఆక్వా రైతులు వ్యవసాయాన్ని నియమ నిబంధనలకు అనుగుణంగా మాత్రమే చేయాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఫిషరీస్ డిపార్ట్మెంట్ అధికారులు ,మూడు మండలాలకు సంబంధించిన రెవెన్యూ అధికారులు,ఆక్వా రైతులు పాల్గొన్నారు.



## తటాకాలను తలపిస్తున్న వరి పొలాలు కుండపోత వానకు ముంపులో నారుమళ్లు, వరినాట్లు,





**పోడూరు, పెన్ పవర్, జులై-19:** అల్పపీడన ప్రభావంతో అతివృష్టి మొదలైంది. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న కుండపోత వానకు వరి పొలాలు ముంపునకు గురయ్యాయి. పోడూరు మండలంలో భగ్గేశ్వరం కాలువ, నక్కల కాలువ, తాడేరుకాలువ, కాజ కాలువ, పరకోడు కాలువలు వర్షపు నీటితో ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. దీంతో చేలల్లోని నీరు కాలువల్లోకి వెళ్లకుండా స్తంభించిపోవడంతో నారుమళ్లు, వరినాట్లు నీట మునిగాయి. ఇలాగే కొనసాగితే నారుమళ్లు, వరినాట్లు మళ్లి వేసుకోవాలని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మురుగు కాలువల వెంబడి అధికారులు పర్యవేక్షణ చేసి తూడు, గుర్రపుడెక్క లేకుండా శుభ్రం చేయించాలని కోరుతున్నారు.

## ఐదు గ్రామాలకు పుష్కర ఎత్తిపోతల సాగునీటి గండం





**పెద్దాపురం, పెన్ పవర్, జులై 19 :** పెద్దాపురం మండల పరిధిలో ఐదు గ్రామాలకు పుష్కర ఎత్తిపోతల సాగునీటి గండం ఏర్పడింది. ప్రస్తుతం అనేక గ్రామాల్లో ముమ్మరంగా సార్వా వరి నాట్లు ప్రారంభమైనా పుష్కర ఎత్తిపోతల పరిధిలోని వాలు తిమ్మాపురం, రాయభూపాలపట్నం, ఆర్.బి.కొత్తూరు, చినబ్రహ్మదేవం, కొండపల్లి గ్రామాలకు చెందిన ఆయకట్టు భూములు సాగునీటి కోసం ఎదురుచూస్తున్నాయి. పెద్దాపురం -2 అని పిలిచే యర్రంపాలెం పుష్కర ఎత్తిపోతల పథకం ద్వారా ఈ ఐదు గ్రామాలతో పాటు రంగంపేట మండలంలోని మర్రిపూడితో కలిపి ఆరు వేల ఎకరాలకు నీరు అందించవలసి ఉంది. అయితే వివిధ సాంకేతిక కారణాలవల్ల ఇంతవరకు యర్రంపాలెం ఎత్తిపోతల పథకం ద్వారా నీటి తోడకం ప్రారంభం కాలేదు ఎన్నికల హడావుడిలో సాగునీటి ముందస్తు పనులు మందగించాయి. ఈవారంలో నీటి తోడకం ప్రారంభమయ్యే సూచనలు కనిపిస్తున్నాయి. ఈలోగా వరి నార్లు ముదిరిపోయే ప్రమాదం ఉందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**అధ్వాన్నస్థితిలో పంట కాలువ**


ఇది ఇలా ఉండగా వాలు తిమ్మాపురం నుంచి కొండపల్లి వరకు ఉన్న తొమ్మిది కిలోమీటర్ల పొడవునా పంట కాలువ అధ్వానంగా ఉంది. కిలోమీటర్ల పొడవునా పిచ్చి మొక్కలు పెరిగిపోయాయి. నీరు ముందుకు కదలకుండా రెళ్ళుగడ్డి తూడు పెద్ద ఎత్తున పెరిగిపోయాయి. అక్కడక్కడ చిన్నచిన్న అండలు కూడా జారిపడ్డాయి. ఈ కాలువ గట్టున సూరంపాలెం మెట్ట మీద ఇళ్ళ స్థలాలు ఇవ్వటంతో మరో కొత్త సమస్య ఏర్పడింది. కొండవాలున ఇళ్ళ స్థలాల భూమి చదును చేయటంతో పెద్ద ఎత్తున వర్షం నీరు మట్టితో సహా కొట్టుకొని వచ్చి కాలువను పదేపదే పూడ్చి వేస్తోంది. ఈ ప్రాంతంలో రక్షణ కోసం అడ్డు గోడ నిర్మించవలసి ఉంది. నిధులు కొరత వల్ల ఈ పని ఆగిపోయింది గత మూడేళ్లపాటు రైతులు తాత్కాలికంగా అడ్డుకట్టలు వేసినా ఈ ఏడాది వారు కూడా ముందుకు రావడం లేదు. ఈ కారణంగా పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప ఈ విషయంపై దృష్టి సారించాలని ఆయకట్టు రైతులు తరపున సాల్మన్ రాజు, కంటిపూడి విష్ణు, పుట్టా సోమన్న చౌదరి విజ్ఞప్తి చేస్తున్నారు.

# అమలాపురం ఎంపీ ఇంటి వద్ద ఎమ్మెల్యేలు భేటీ.

**అమలాపురం,పెన్ పవర్,జులై 19:**అమలాపురం ఎంపీ గంటిహరీష్ మాధుర్ ఇంటి వద్ద రాష్ట్ర మంత్రి వాసంశెట్టి సుభాష్ తో సహా కోనసీమ జిల్లా ఎమ్మెల్యేలు సమావేశం శుక్రవారం జరిగింది.. జిల్లాలో సంభవించిన వరద ప్రభావిత ప్రాంతాల పై సమీక్షించారు. ఎమ్మెల్యేలు అయితా బత్తుల ఆనందరావు,ముమ్మిడివరం ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు( బుచ్చిబాబు), మండపేట ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు , కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు. రాజోలు ఎమ్మెల్యే దేవా వరప్రసాద్ పాల్గొన్నారు.



# విపత్తులను సమర్ధవంతంగా ఎదుర్కొనేందుకు జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలి




- 3 పేజి తరువాయి

గండ్లను పూడ్చుడానికి ఇసుక బస్తాలు సిద్దం చేసుకోవడం వంటి అంశాలపై జిల్లా కలెక్టర్లకు సీఎం చంద్రబాబు నాయుడు దిశా నిర్దేశం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా విస్తారంగా వర్షాలుపడుతున్న నేపథ్యంలో అప్రమత్తంగా వ్యవహరిస్తూ ఎప్పటికప్పుడు పరిస్థితులను పర్యవేక్షణ చేయాలని అధికారులను ఆదేశించారు. విపత్తులను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని సీఎం చంద్రబాబు అధికారులకు సూచించారు. ఈ జూమ్ కాన్ఫరెన్స్ లో ఇన్చార్జి జిల్లా రెవెన్యూ అధికారి, డీఆర్డీఏ పీడీ కె శ్రీరమణి ఇతర అధికారులు పాల్గొన్నారు.

# వరద బాధితుల కోసం కలెక్టర్ సాహస ప్రయాణం

- 3 పేజి తరువాయి

కలిసి పరిశీలించారు.తక్షణమే అవసరమైన చర్యలు తీసుకోవాలని ఇరిగేషన్ శాఖధికారులను కలెక్టర్ ఆదేశించారు.పెదవాగు పై ప్రాంతంలో వరద నీటిని విడుదల చేసే సమయంలో లోతట్టు ప్రాంతాలు మునిగిపోయే ప్రమాదం ఉన్నందున,నీరు విడుదల చేసే సమయానికి కనీసం 12 గంటల ముందుగా తెలియజేసినట్లయితే ప్రమాదాన్ని నివారించడంతోపాటు ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు వీలుంటుందని ఇకనుండి ఈ దిశగా చర్యలు తీసుకోవాలని తెలంగాణా ఇరిగేషన్ అధికారులకు కలెక్టర్ సూచించారు.కలెక్టర్ వెంట జిల్లా జాయింట్ కలెక్టర్ బి. లావణ్యవేణి,ఎపిఇపిడిసిఎల్ ఎస్ఇ సాల్మన్ రాజు,డిపివో టి.శ్రీనివాస విశ్వనాథ్, తహశీల్దారు,డిఎస్పీ తదితరులు ఉన్నారు.



## వరద ప్రభావిత ప్రాంతాలను పరిశీలించిన ఆర్ డబ్ల్యు ఎస్ ఎస్ ఈ



**రంగంపేట, పెన్ పవర్, జులై 19:** అధిక వర్షాల కారణంగా ప్రజలు ఆరోగ్య పరమైన జాగ్రత్తలు తీసునే లాగ మండల అధికారులు చర్యలు చేపట్టాలనిమండల పరిషత్ ప్రత్యేక అధికారి, గ్రామీణ నీటి సరఫరా సూపరింటెండెంట్ ఇంజనీర్ బాల శంకర్రావు అధికారులకు సూచించారు.ఇంచార్జ్ ఎండిఓ వెంకటరత్నం తో కలిసి ఆయన మండలంలోని పలు గ్రామాలు పర్యటించారు. శుక్రవారం సుభద్రంపేట,వెంకటాపురం, దొడ్డిగుంట, రంగంపేట గ్రామాల్లో సందర్శించారు. వరద ప్రభావిత ప్రాంతాలను, గ్రామాల్లో పారిశుధ్య పనులను పరిశీలించారు.ప్రస్తుత తుఫాను,వరదలను దృష్టిలో ఉంచుకుని కార్యదర్శులందరూ అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు.అందుకు సంబంధించిన సూచనలు సలహాలు ఇచ్చారు.పంచాయతీరాజ్ ఏఈ శ్రీనివాసరావు,పంచాయతీ కార్యదర్శిలు మణికుమార్, కాత్యాయని, సచివాలయం సిబ్బంది అయిన వెంట ఉన్నారు.

## పరోట కూరలో కంకరరాయి అవాక్కయిన వినియోగదారుడు



**కొత్తపేట, పెన్ పవర్ జూలై 19:**కొత్తపేట మారుతీ టర్నింగ్ సెంటర్లో ఉన్న మొబైల్ ఫుడ్ సెంటర్ నుండి తీసుకువచ్చిన పొరాటా కూరలో రాయి ప్రత్యక్షమైంది.పరోటా ను తిందామని కూర వేసుకున్న వినియోగదారుడు రాయి చూసి అవ్కయ్యాడు.కొత్తపేట మారుతీ టర్నింగ్ లో ఈమద్యనే మొబైల్ ఫుడ్ సెంటర్ ను ఏర్పాటు చేశారు. కొన్ని రోజుల నుండి ఇక్కడ చాలా మంది వినియోగదారులు టిఫిన్స్ తింటున్నారు.అయితే శుక్రవారం రాత్రి ఒక వినియోగ దారుడు పరోటా పార్సెల్ తీసుకున్నాడు.ఇంటికి వచ్చిన తరువాత ఓపెన్ చేసి తింటూ ఉండగా కర్రీ లో నల్లకంకర రాయి కనిపించింది. వెంటనే టిఫిన్ సెంటర్ కు వెళ్లి విషయాన్ని హొటల్ యజమానికి తెలిపారు.అయితే హొటల్ యజమాని సారి చెప్పి తప్పించుకున్నాడు.ఇలాగే విష కీటకాలు మరేదైనా ఉంటే వినియోగదారులు అనారోగ్యం పాలయ్యే అవకాశం ఉంది.ఇప్పటికైనా సంభదింత అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని పలువురు వినియోగదారులు కోరుతున్నారు.

## రజిక కార్పోరేషన్కు నిధులు పెంచాలి: రజిక సంఘం

**మాజీ ఎమ్మెల్సీ అంగరకు వినతి**



**పాలకొల్లు(పోడూరు), పెన్ పవర్, జులై-19:** రజిక కార్పోరేషన్కు నిధులను పెంచాలని రజిక సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు నడిపూడి సూర్యనారాయణ కోరారు.. మాజీ ఎమ్మెల్సీ అంగర రామమోహన్ పాలకొల్లు కార్యాలయంలో శుక్రవారం రజిక సంఘం నాయకులు ఆయనను. మర్యాధపూర్వకంగా కలిశారు. అంగర దుశ్శాలువ, పుష్పగుచ్ఛం, మాల అందించి సత్కరించారు. రజిక సంక్షేమానికి కార్పోరేషన్ నిధులు ఎక్కువగా కేటాయించాలని కోరుతూ ఆయనకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రజిక సంఘం జిల్లా అధ్యక్షుడు జి.రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి పోడూరి సత్యనారాయణ తదితరులు మాట్లాడుతూ రజకులు సంక్షేమానికి, అభివృద్ధి కార్పోరేషన్ ఉన్నా నిధులు సరిపోక ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఎక్కువ మొత్తంలో నిధులు కేటాయించి రజికులు అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. మాజీ ఎమ్మెల్సీ అంగర రామమోహన్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీకి బీసీలే వెన్నెముక అని పేర్కొన్నారు. ఎన్డీయే కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టేందుకు బీసీల్లో రేజికులు అండదండలు అందించారని స్పష్టం చేశారు. రజికులంటే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు ఆపారమైన అభిమానం ఉందన్నారు. తప్పకుండా రజకుల సమస్యలను పరిష్కరించే దిశగా ముఖ్యమంత్రి పనిచేస్తారన్నారు. స్థానిక రాష్ట్ర జలవనరులశాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దృష్టికి తమ విన్నపాన్ని తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

## పి.గన్నవరం ఎమ్మెల్యే చే స్కూల్ కిట్లు పంపిణీ



**అయినవిల్లి,పెన్ పవర్,జులై 19:** పి.గన్నవరం నియోజకవర్గం, అయినవిల్లి మండలం నేదునూరు జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు స్టూడెంట్ కిట్ల ను శాసనసభ్యులు గిడ్డి సత్యనారాయణ , జడ్పిటిసి గన్నవరపు శ్రీనివాసరావు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ జె. కనకదుర్గ, ఎంఈఓ 2 పి శ్రీనివాస్ ప్రధాన ఉపాధ్యాయులు ప్రసాద్, స్థానిక సర్పంచ్ స్థానిక పిటిసిలు విద్యార్థినీ విద్యార్థులు ఉపాధ్యాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నిజాయితీగా దొరికిన బంగారం అప్పగింత



**జగ్గంపేట, పెన్ పవర్, జూలై 19:** దారి మార్గంలో పడిపోయిన బంగారాన్ని మానవత్వంతో నిజాయితీగా తిరిగి ఇచ్చిన ఘటన జగ్గంపేటలో చోటుచేసుకుంది. జగ్గంపేట మండలం కాట్రావులపల్లి గ్రామం మీదుగా శుక్రవారం జగ్గంపేట మండల పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు వెలిశెట్టి రాంబాబు, రియల్ ఎస్టేట్ రాజు, పాస్టర్ విలీషా రాజు, ఎన్వియర్ చక్రవర్తి వెళ్తుండగా దారి మార్గంలో పర్స్ కనిపించింది. అందులో బంగారం ఉండడాన్ని గమనించి వెంటనే పోలీస్ స్టేషన్లో అందజేశారు. ఆ పర్సులో ఉన్న బిల్లు బట్టి పోలీసులు ఎంక్వయిరీ చేసి బాధితులను పిలిపించి జగ్గంపేట పోలీస్ స్టేషన్ లో సీఐ లక్ష్మణరావు, ఎస్సై బలరాం, ఏ ఎస్ ఐ నూకరాజు, పోలీస్ సిబ్బంది ఆధ్వర్యంలో బాధితులకు పోగొట్టుకున్న పర్సు బంగారాన్ని అప్పగించారు. నిజాయితీగా దొరికిన బంగారాన్ని తీసుకువచ్చి అప్పగించిన పాస్టర్లను సీఐ లక్ష్మణరావు అభినందించారు.

# ఎమ్మెల్యే నెహ్రూను కలసిన జడ్పీటీసీ



**జగ్గంపేట, పెన్ పవర్, జూలై 19:** జగ్గంపేట జడ్పీటీసీ ఒమ్మి బిందుమాధవి శుక్రవారం జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూను జగంపేట మండలం ఇర్రిపాక వారి స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలసి శుభాకాంక్షలు తెలియజేశారు. జగ్గంపేట మండలంలో పలు సమస్యల మీద సుదీర్ఘంగా చర్చించారు. జగ్గంపేట మండలంలో సుమారు 41 ప్రజా అవసరాలు తీర్చాలని వినతి పత్రం నెహ్రూకు సమర్పించారు. ప్రజా ప్రయోజనాల నిమిత్తం, ప్రజల సమస్యల పరిష్కారం నిమిత్తం సహకరించాలని, ప్రజాఅవసరాల నిమిత్తం, మండల అభివృద్ధి నిమిత్తం పార్టీల కతీతంగా శాసనసభ్యుల వారికి సహకరిస్తామని జడ్పీటీసీ బిందుమాధవి ఎమ్మెల్యేకు తెలియజేసారు. దానికి నెహ్రూ సానుకూలంగా స్పందించారు. సమస్యల మీద అధ్యయనం చేసి నిధులు సమకూర్చుకొని పరిష్కరించుకుందామని తెలియజేసారు. ప్రతి అధికారిక కార్యక్రమాలకు జడ్పీటీసీ హాజరుకావాలని నెహ్రూ సూచించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ సేవాదళ్ ఒమ్మి రఘురామ్, వారి కుమార్తె లక్ష్మీ తేజస్వీ ఉన్నారు.

# రైతులు నీరు పోయే మార్గాలను ఏర్పాటు చేసుకోవాలి.. ఏవో



**జగ్గంపేట, పెన్ పవర్, జూలై 19 :** మండలంలోని కాట్రావులపల్లి గ్రామంలో వరి పొలాలను శుక్రవారం మండల వ్యవసాయాధికారి రెడ్ల శ్రీరామ్ పరిశీలించారు. ఎద పద్ధతిన నాట్లు వేసిన పంట పొలాలను పరిశీలించి నీరు పోయే మార్గాలను ఏర్పాటు చేసుకోవాలని రైతులకు సూచించారు. మూడు రోజుల పాటు వర్షాలు కురిసే పరిస్థితులు ఉన్నాయని నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలన్నారు. వరి నారు మళ్ళు మునిగిపోకుండా నీరు పోయే మార్గాలను ఏర్పాటు చేసుకోవడంతో పాటు వేర్లు కుళ్ళిపోకుండా ఉండేందుకు రెండు గ్రాముల కార్బోడిజంతో పాటు కాంపొజెబ్ మిశ్రమాన్ని పిచికారి చేసుకోవాలని రైతులకు సూచించారు.

# ఆర్వో వాటర్ ప్లాంట్ ప్రారంభించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ



**జగ్గంపేట, పెన్ పవర్, జూలై 19 :** స్థానిక గోకవరం రోడ్ లోని ప్రభుత్వ మోడల్ డిగ్రీ కాలేజీలో పెద్దాపురం లలిత ఎంటర్ప్రైజెస్ మేనేజింగ్ డైరెక్టర్ ఎం.ఎస్ ప్రసాద్, ఎం.శ్రీనివాస్ ఆర్థిక సహాయంతో ఏర్పాటుచేసిన ఆర్.ఓ వాటర్ ప్లాంట్, కంప్యూటర్ ల్యాబ్ ను శుక్రవారం జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ చేతుల మీదుగా ప్రారంభించారు. కాలేజీ ప్రిన్సిపాల్ బాలరాజు అధ్యక్షతన జరిగిన సమావేశానికి ముఖ్యఅతిథి ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు సురక్షితమైన శుద్ధి చేసిన మంచినీళ్లు అందించాలని పెద్దాపురం లలిత ఎంటర్ప్రైజెస్ అధినేతలు కాలేజీకి ఆర్వో ప్లాంట్ బహుకరించడం, విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు కంప్యూటర్ ల్యాబ్ ను కూడా అందించడం వారి సేవా తత్వానికి నిదర్శనమన్నారు. ఒక్క మన కాలేజీలోనే కాకుండా 12 ఆర్వో ప్లాంట్లను అనేక చోట్ల ఏర్పాటు చేసి ఆ ప్లాంట్ల మెయింటినెన్స్ కూడా వీరే చూసుకుంటారని అన్నవరం దేవస్థానంలో కూడా శుద్ధి చేసిన మంచినీళ్లతో పాటు ఒక పెద్ద కళ్యాణమండపం కూడా ఏర్పాటు చేశారని వారి సేవలను ఎమ్మెల్యే కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, ఎంపీపీ అత్తులూరి నాగబాబు, జడ్పిటిసి ఒమ్మి బిందు మాధవి, సర్పంచ్ బచ్చల నాగరత్నం, సుధీర్, కొత్త కొండబాబు, జీను మణిబాబు, కందుల చిట్టిబాబు, కొత్త బైరవకృష్ణ, ఒమ్మి రఘురామ్ తదితరులు పాల్గొన్నారు.

# పండ్ల మొక్కల పెంపకం ద్వారా గిరిజనుల ఆర్థిక అభివృద్ధి





● ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి సూరజ్ గనోరే

**గంగవరం/ రంపచోడవరం, పెన్ పవర్ స్టాఫ్ రిపోర్టర్, జూలై 19 :** ఏజెన్సీలోని గిరిజన ఉద్యానవన పంటల రైతులను అభివృద్ధి చేసే విధంగా తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని రంపచోడవరం ఐ టి డి ఎ ప్రాజెక్టు అధికారి సూరజ్ గానోరే అన్నారు. శుక్రవారం స్థానిక హెచ్ యన్ టిసి లో గిరిజన రైతులకు జీడిమామిడి, జాఫరా మొక్కలు పంపిణీ కార్యక్రమానికి ప్రాజెక్ట్ అధికారి హాజరై మొక్కలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి సూరజ్ గానోరే మాట్లాడుతూ ఏజెన్సీలోని ఏడు మండలాలు లోని గిరిజన రైతులకు జీడిమామిడి, మామిడి, డబ్బా, బత్తాయి, నిమ్మ, కొబ్బరి, మునగ, డ్రాగన్ ఫ్రూట్, చింత తదితర మొక్కలు వేసుకొనుటకు ఉపాధి హామీ పథకం ద్వారా శాంక్షన్లు సుమారు 2500 ఎకరాలకు ఇచ్చామని అన్నారు. రంపచోడవరం మండలంలో 550 ఎకరాలు, దేవీపట్నం లో 135 ఎకరాలు, మారేడుమిల్లిలో 550 ఎకరాలు, వై.రామవారంలో 526 ఎకరాలు, అడ్డతీగలలో 159 ఎకరాలు, రాజవొమ్మంగిలో 272 ఎకరాలు మరియు గంగవరంలో 300 ఎకరాలు పంటలు వేసులోనుటకు మంజూరు చేశామన్నారు.

రైతులకు ఉపాధి హామీ పథకం ద్వారా మొక్కల సంరక్షణ కొరకు, ఎరువు కొరకు, నీరు పోసుకున్నందుకు కూలి డబ్బులు చెల్లించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఐటీడీఏ ద్వారా ఏర్పాటు చేసే ఉద్యాన పంటల మొక్కలకు గోతులు తీసి మొక్కలు నాటి గోతులు పూడ్చినందుకు రైతులకు ఉపాధి హామీ పథకం ద్వారా డబ్బులు చెల్లించడం జరుగుతుందని ఆయన అన్నారు. జీడి మామిడి మొక్కలు ఇతర రాష్ట్రాల ప్రభుత్వ నర్సరీల నుండి ఐటిడిఏ నర్సరీ నుండి మంచి మొక్కలు తీసుకోవడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ పథకం ఏపీడి జి. శ్రీనివాస్, ఎంపీపీ బంధం శ్రీదేవి, జడ్పిటిసి పండ వెంకటలక్ష్మి, వైస్ ఎంపీపీ కొమ్మిశెట్టి బాలకృష్ణ, సర్పంచ్ మంగ బొజ్జయ్య, ఉపాధి హామీ ఎపిఓ సత్యనారాయణ, టెక్నికల్ అసిస్టెంట్ వీరన్న, మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తుమ్మలపల్లి రమేష్ జన్మదిన వేడుకలు





**జగ్గంపేట, పెన్ పవర్, జూలై 19 :** జగ్గంపేట నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జి తుమ్మలపల్లి రమేష్ జన్మదిన వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జగ్గంపేటలోని భవిత ప్రత్యేక అవసరాలు గల పిల్లల పాఠశాల నందు వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహించారు. విద్యార్థిని, విద్యార్థులకు రమేష్ భోజనాలు ఏర్పాటు చేయడంతో పాటు వారితోనే కలిసి అక్కడే భోజనాలు చేశారు. అదేవిధంగా పిల్లలకు పాఠ్యపుస్తకాల మెటీరియల్ పంపిణీ చేశారు. అనంతరం జగ్గంపేటలోని ఆర్టీసీ కాంప్లెక్స్ ఆవరణ నందు మొక్కలు నాటారు. అదేవిధంగా జగ్గంపేటలోని ప్రభుత్వ ఆసుపత్రి నందు రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. జగ్గంపేటలోని కృష్ణవేణి థియేటర్ వద్ద జనసేన నాయకులు, కార్యకర్తల ఆధ్వర్యంలో భారీ కేకును కట్ చేసారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జగ్గంపేట పోలీస్ స్టేషన్ పరిశీలించిన సీఐ లక్ష్మణరావు



**జగ్గంపేట, పెన్ పవర్, జూలై 19 :** సాధారణ తనిఖీల్లో భాగంగా శుక్రవారం స్థానిక సిఐ లక్ష్మణరావు జగ్గంపేట పోలీస్ స్టేషన్ పరిశీలించారు. ఈ సందర్భంగా సిబ్బందితో మాట్లాడుతూ స్టేషన్లో రికార్డులన్నీ కూడా సక్రమంగా ఉండాలన్నారు. దరఖాస్తులను రికార్డులో నమోదు చేయాలని సిబ్బందికి తెలిపారు. అలాగే క్రైమ్ రేటు తగ్గే విధంగా సిబ్బంది అంతా కూడా నిబద్ధతతో పనిచేయాలని సూచించారు. ఎస్సై బలరాం, ఏఎస్ఐ నూకరాజు పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# విద్యార్థులకు స్కూల్ బ్యాగ్స్ యూనిఫాం అందజేసిన





● టిడిపి జనసేన బిజెపి ఉమ్మడి నాయకులు

**ఆత్రేయపురం పెన్ పవర్ జూలై 19:** ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్న విద్యార్థిని విద్యార్థులకు పాఠ్య పుస్తకాలతో పాటు స్కూల్ బ్యాగ్స్ యూనిఫామ్స్ ను విద్యార్థులకు టిడిపి జనసేన బిజెపి ఉమ్మడి నాయకులు పంపిణీ చేశారు. శుక్రవారం ర్యాలి రామకృష్ణ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు ఎస్.సుబ్బలక్ష్మి ఉపాధ్యాయుల స్టాప్ ఆధ్వర్యంలో టిడిపి గ్రామ అధ్యక్షులు మెర్ల నాగేశ్వరరావు, జడ్పీటీసీ బోనం సాయిబాబా, గ్రామ సర్పంచ్ కొడమంచి లక్ష్మి, గ్రామ నాయకులు స్కూల్ బ్యాగ్స్ తో పాటు యూనిఫామ్ పంపిణీ చేశారు. గ్రామంలో ఉన్న నెంబర్ 2 ప్రాథమిక పాఠశాలలో ఆత్రేయపురం టి ఎన్ టి యు సి అధ్యక్షులు గుడేల్ల నాగేంద్ర గౌడ, అత్తిలి వెంకట్, షేక్ గౌస్, పల్లేటి నరసింహమూర్తి, స్కూల్ బ్యాగ్స్ పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న ప్రతి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని , చదువులో ఉన్నత శిఖరాలను అధిష్టించాలని, అన్నారు, అనంతరం మధ్యాహ్నం భోజనం ప్రతి ఒక్క విద్యార్థి తినాలని, భోజనం ఏర్పాట్లు మీకు నచ్చకపోతే ఉపాధ్యాయులకు ఆ సమాచారం తెలియజేయాలని, సూచించారు, కార్యక్రమంలో టిడిపి జనసేన ఉమ్మడి నాయకులు, పెండెం వెంకన్న, బందెల వీరన్న, కందుల రాంబాబు, వి.సూరిబాబు, నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



# రాగోలపల్లిలోని కల్వర్టుపై వేగంగా ప్రవహిస్తున్న కొవ్వాడ కాలువ



**తాళ్ళపూడి, పెన్ పవర్, జులై 19:** రాగోలపల్లిలోని కొవ్వాడ కాలువ కల్వర్టుకు రెండు వైపులా సుమారు 50 అడుగుల వరకు రోడ్డు వరద నీరు చేరుకుంది. చుట్టుపక్కల ఉన్న పొలాలు ముంపునకు గురయ్యాయి. దీనితో రైతులకు తీవ్ర నష్టం వాటిల్లిందని రైతులు ఆవేదన వ్యక్తంచేశారు. కల్వర్టుపై నీటి ప్రవాహం అధికంగా ఉండటంతో రాగోలపల్లి నుండి తాడిపూడి మీదుగా రాకపోకలు నిలిచిపోయాయి. అదేవిధంగా మండలంలోని పలు గ్రామాల్లో పంట పొలాలు అధిక వర్షాల కారణంగా ముంపునకు గురైన కారణంగా తీవ్ర నష్టం వాటిల్లే అవకాశాలు ఉన్నాయని అధికారులు చెబుతున్నారు.

# 1879 వ ర్యాంక్ సాధించిన శ్రీదేవిని అభినందించిన బోనం



**అమలాపురం రూరల్ పెన్ పవర్ జులై 19 :** భట్లపాలెం క్యాంపస్ నందు ఏపీ ఈ ఏపీ సెట్ 2024 లో రాష్ట్రస్థాయి 1879 ర్యాంక్ సాధించిన కొణిదల నాగ పూజ శ్రీదేవి అతి చిన్న ర్యాంక్ తో బీవీసీ క్యాంపస్ నందు జాయిన్ అవ్వడం పట్ల కళాశాల అధినేత బోనం కనకయ్య అభినందనలు తెలిపారు. ఇంజనీరింగ్ కంప్లీట్ చేసి సివిల్ సర్వీసెస్ ద్వారా కేంద్ర ప్రభుత్వం లో ఉన్నతమైన పదవి చెప్పట్టే లక్ష్యం తో పని చెయ్యాలి అనేది తన లక్ష్యం అని విద్యార్థి కొణిదల నాగ పూజ శ్రీదేవి తెలిపారు. మధ్యతరగతి కుటుంబంనకు చెందిన విద్యార్థి చదువుకు సంభందించిన అన్ని సదుపాయములును ఉచితంగా అందజేస్తామని కనకయ్య హామీ ఇచ్చారు. కళాశాల ప్రిన్సిపాల్ జె వి జి రామారావు ఏవో జక్కం కృష్ణారావు విద్యార్థినిని అభినందించారు.

# విద్యార్థులకు స్కూల్ బ్యాగ్ యూనిఫామ్ పంపిణీ



**ఆత్రేయపురం పెన్ పవర్ జూలై 19:** ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల భవిష్యత్ కోసం ప్రభుత్వం అనేక పథకాలు, వసతులు, సౌకర్యాలు ప్రవేశపెట్టిందని ఆత్రేయపురం సర్పంచ్ జి.సుధ అన్నారు. శుక్రవారం ఆత్రేయపురం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో 'విద్యార్థి కిట్' పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఆమె మాట్లాడుతూ, ప్రభుత్వ పథకాలను విద్యార్థులందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారులు 1,2 పి.వి. ప్రసాదరావు, పాచ్చా సాహెబ్, గ్రామ నాయకులు ముదునూరి వెంకట్రాజు (గబ్బర్ సింగ్) ఆనందరాజు, ముదునూరి రామ భద్ర రాజు, ముదునూరి సోమరాజు, గాదిరాజు ప్రసాదరాజు, చక్రవర్తి వర్మ, సూరిబాబు, నారాయణరావు, వెంకట్రావు, పాఠశాలల ఉపాధ్యాయులు వెంకటరాజు, సూర్య చంద్రం, రత్నకుమారి, సత్యనారాయణ, సురేష్, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు

# జేఎన్టీయూకే ఇంచార్జి వీసీగా డా.మురళీకృష్ణ బాధ్యతలు స్వీకరణ




కాకినాడ.పెన్ పవర్ జులై 19 : జేఎన్టీయూకే ఉపకులపతిగా డా.కడియాల వేంకట సుబ్రమణ్య గణపతి(కెవిఎస్జీ) మురళీకృష్ణ శుక్రవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. కాకినాడ జేఎన్టీయూకే ప్రధాన పరిపాలనా భవనంలో వీసీ ఛాంబరులో బాధ్యతలు స్వీకరించిన ఆయనను పలువురు ఉన్నతాధికారులు, మాజీ వీసీ డా.జీవిఆర్ ప్రసాద రాజు, నన్నయ్య వీసీ డా.కె.పద్మరాజు,టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బంది అభినందించారు.

రాష్ట్రంలోని 17 విశ్వవిద్యాలయాలకు ఇన్చార్జి ఉపకులపతులను నియమిస్తూ రాష్ట్ర ఉన్నత విద్యా శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సౌరభ్ గౌర్ గురువారం ఉత్తుర్వులు జారీ చేసిన సంగతి తెలిసిందే. ఇందులో భాగంగా జెఎన్టియుకె ఓడిఎల్ %ఒ% ఓఎల్ డైరెక్టర్ మరియు సివిల్ ఇంజనీరింగ్ ప్రొఫెసర్ డా. కెవిఎస్. మురళీకృష్ణ జెఎన్టియుకె యూనివర్శిటీకి ఇన్చార్జి ఉపకులపతిగా నియమితులయ్యారు.

ప్రొ. కెవిఎస్.మురళీకృష్ణ ప్రస్తుతం ఓడిఎల్ %ఒ% ఓఎల్ డైరెక్టర్గా మరియు సివిల్ ఇంజనీరింగ్ విభాగం ప్రొఫెసర్గా విధులు నిర్వర్తిస్తుండగా గతంలో డైరెక్టర్, అకడమిక్ ప్లానింగ్, నరసారావుపేటలోని యూనివర్శిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ నరసారావుపేట (యుసిఇఎన్) ప్రిన్సిపాల్ గాను విధులు నిర్వర్తించారు.

ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అందరి సహకారంతో వర్సిటీని అభివృద్ధి పథంలోకి తీసుకువెడతానని తెలిపారు.

## అల్పపీడన ప్రభావతంలో భారీ వర్షాలు



వై రామవరం, పెన్ పవర్,జూలై 19: ఏజెన్సీలో అల్పపీడన ప్రభావంతో ఎడతెరిపి లేకుండా భారీ వర్షాలు కురిసాయి.

గురు, శుక్ర వారాలు ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షాలకు కొండ కాలువలు పొంగి ప్రవహిస్తున్నాయి. ఇళ్లల్లో ముంగిళ్ళు కూడా చెరువులను తలపిస్తున్నాయని స్థానికులు అంటున్నారు. రెండు రోజుల కురిసిన ఎడతెరిపిలేని వర్షాలకు జనజీవనం స్తంభించింది అని అంటున్నారు. భారీ వర్షాలు కారణంగా అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు శుక్ర,శనివారాలు పాఠశాలలకు సెలవులు ప్రకటించారు.

## ముంపు సమస్య తలెత్తకుండా చర్యలు

- త్వరలో కార్పొరేట్ సంస్థలతో సమావేశం
- కమిషనర్ జే. వెంకటరావు వెల్లడి



కాకినాడ.పెన్ పవర్ జులై 19 : కాకినాడ దుమ్ములపేట రైల్వే ట్రాక్ క్రింద స్తంభించిపోతున్న చెత్త సమస్యను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని నగరపాలక సంస్థ కమిషనర్ జే. వెంకటరావు తెలిపారు. వర్షం నేపథ్యంలో శుక్రవారం ఆయన అధికారులతో కలిసి దుమ్ములపేట రైల్వే ట్రాక్ ప్రాంతాన్ని సందర్శించారు. అక్కడి బాక్స్ కల్వర్ట్, పైపులతో ఏర్పాటుచేసిన కల్వర్టను పరిశీలించారు. ట్రాక్ క్రింది ప్రాంతంలో నిలిచిపోతున్న చెత్త కారణంగా నీరు స్తంభించిపోతున్న సమస్యపై అధికారులతో చర్చించారు. సమస్య శాశ్వత పరిష్కారం కోసం కే ఎస్ పి ఎల్, ఎన్ ఎఫ్ సి ఎల్,కోరమండల్ సంస్థల ప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేయాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు. గతంలో కె ఎస్ పి ఎల్ సంస్థ వీటి నిర్వహణను పరిగ్యవేక్షించేదని అయితే సాంకేతిక కారణాల వల్ల ప్రస్తుతం ఆ పనులు జరగడం లేదన్నారు. త్వరలోనే ఆయా సంస్థల ప్రతినిధులతో సమావేశమై శాశ్వత పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని కమిషనర్ చెప్పారు. కాకినాడ నగరంలో చేపట్టిన డి-సిల్టేషన్ పనుల కారణంగా వర్షం వల్ల ఎక్కడా ముంపు సమస్య ఎదురు కాలేదని కమిషనర్ పేర్కొన్నారు.రానున్న రోజుల్లో ఈ సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకుచర్యలు తీసుకుంటామన్నారు.కమిషనర్ వెంట ఎంహెచ్ఓ డాక్టర్ పృథ్వీ చరణ్ ఈఈ మాధవి తదితరులు ఉన్నారు.

## విద్యార్థులకు పోషకమైన భోజనం అందించడమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయం

- వనమాడి మోహన్ వర్మ, మల్లిపూడి వీరు
- మధ్యాహ్న భోజన పథకం ఏర్పాట్ల పరిశీలన



కాకినాడ.పెన్ పవర్ జులై 19 :కాకినాడ నగర పరిధిలో మున్సిపల్ స్కూల్స్ నందు విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజన సదుపాయాలను కాకినాడ జిల్లా ప్రొఫెషనల్ వింగ్ అధ్యక్షులు వనమాడి మోహన వర్మ ,నగర అధ్యక్షులు మల్లిపూడి వీరుతో కలిసి ఎన్టీఆర్ నగర్ నందు సర్వేపల్లి రాధాకృష్ణ మున్సిపల్ స్కూల్, అన్నమ్మ ఘాటి సెంటర్ నందు గల బాలయోగి మున్సిపల్ హైస్కూల్ నందు పరిశీలించి భోజన సదుపాయాలపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా వనమాడి మోహన్ వర్మ, మల్లిపూడి వీరు మాట్లాడుతూ పాఠశాల హాజరును మెరుగుపరచడం, విద్యార్థుల ఆరోగ్యం మెరుగుపరచడానికి పోషకమైన ఆహారాన్ని అందించడం లక్ష్యంగా ప్రభుత్వ పాఠశాల నందు విద్యార్థులకు పోషకమైన భోజనం అందించడం జరుగుతుందని పేర్కొన్నారు.విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న మెనూ పై విద్యార్థులను అడిగి తెలుసుకోగా విద్యార్థులు సంతృప్తిని వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో స్కూల్ ఆధ్యాపక సిబ్బంది మరియు స్థానిక నేతలు గౌరుసు వెంకట దుర్గారావు, మల్లాడి దుర్గాప్రసాద్ (జాన్ వెస్లీ), పాలిక నాని, మేడిశెట్టి చిన్ని, గెడ్డం పూర్ణ చంద్రశేఖర్, రవి వర్మ, వెంకటేశ్వరరావు చౌదరి, తదితరులు పాల్గొన్నారు.

## మునిగిన వరి పొలాల్లో యాజమాన్యం తీసుకోవాల్సిన జాగ్రత్తలు: ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ ఎం గిరిజా రాణి





పెనుమంట్ర ,పెన్ పవర్, జులై 19: ప్రస్తుతం అల్పపీడనం వలన కురుస్తున్న అధిక వర్షాలకు వివిద దశలో ఉన్న పంట ముంపుకు గురి అవుతుందని మార్టేరు వ్యవసాయ పరిశోధన సంస్థ వరి ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ ఎం. గిరిజా రాణి రైతులకు సూచించారు . మన రాష్ట్రంలో జూన్ లో విత్తిన పొలాలు పిలకలు దశలో, జూలైలో విత్తిన పొలాలు నారుమడి దశలో, నేరుగా విత్తిన పొలాల్లో మొలక దశ నుండి మొక్క దశలో ఉన్నాయని తెలిపారు. నెల్లూరు ప్రాంతంలో ఎడగారి వరి సాగు పిలకల దశలో ఉన్నదని అన్నారు. వర్షాలకు నారుమడిలో విత్తనం చల్లిన 2-3 రోజుల వయసులో 3 రోజుల కన్నా ఎక్కువ నీట మునిగితే మొలక శాతం గణనీయంగా తగ్గుతుందని తెలిపారు. వీలైనంత త్వరగా నీరు బయటకు తీసి వేయాలని సూచించారు . ఈ దశలో ముంపును తట్టుకునే భీమ (ఎం టి యూ 1140) రకం విత్తిన 10 రోజుల వరకు ముంపుని తట్టుకుంటుందని తెలిపారు. విత్తిన 7 నుండి 30 రోజుల ల మధ్యలో నారు 5 రోజుల కన్నా ఎక్కువ మునిగితే నారు దెబతినే అవకాశం ఉందని తెలిపారు . ఎంటియూ 1232 రకం విత్తిన 15 నుండి 70 రోజుల వరకు ముంపును తట్టుకుంటుందిని అన్నారు . మునిగిన నారు మడి లో నుండి నీరు 5 రోజుల లోపు నీరు పూర్తిగా బయటకు తీసి వేసిన తర్వాత, 5 సెంట్లు నారుమడికి 1 కిలో యూరియా ౦1 కిలో పోటాష్ వేసుకోవాలని సూచించారు. 18 కిలో కార్బెన్డిజిమ్ లేదా 2 కిలోల కార్బెన్డిజిమ్ ౦ మాంకోజెబ్ పిచికారి చేయాలన్నారు. పిలకల దశలో సాధారణ రకాలు 5 రోజుల వరకు నీట మునిగిన బతికే అవకాశం ఉందని తెలిపారు . ముంపును తట్టుకునే రకాలైన ఎంటియూ 1140, ఎం టి యూ 1172, ఎం టి యూ 1223, ఎం టి యూ 1064, పి ల్ ఎ 1100 రకాలు వారం రోజుల పాటు ముంపును తట్టుకుంటాయని అన్నారు . అలాగే ఆకులు పైకి కనిపిస్తూ 30-40 సెంటీమీటర్ల నీరు నిలబడే మధ్యస్థ ముంపుకు గురై అయ్యే పల్లపు ప్రాంతల్లో ముంపునీ తట్టుకుంటాయని అన్నారు . ఎం టి యూ 1232 రకం 10-12 రోజుల పాటు తాత్కాలిక ముంపును తట్టుకుంటుందని తెలిపారు. పిలకలు దశల్లో వరి పంట మునిగితే నీరు బయటకు పోయిన తరువాత ఎకరానికి 20 కిలోల యూరియా, 20కిలోల పోటాష్ అదనంగా వేసుకోవాలని సూచించారు.

## దోమల వ్యాప్తికి బురద గుంతలే కారణమా?



వైరామవరం,పెన్ పవర్,జూలై 19 : రోగాల వ్యాప్తికి కారణమైన దోమలు బురద గుంతలలోనే ఆవాసాలు ఏర్పాటు చేసుకుంటున్నాయని స్థానికులు అంటున్నారు.

ప్రస్తుతం వర్షాకాలంలో ఏ గ్రామంలో చూసిన బురద గుంతలే దర్శనమిస్తున్నాయని స్థానికులు అంటున్నారు. గ్రామాలలో డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడం, పశువుల వ్యర్థాలతో మురుగు గుంతలుగా ఏర్పడడం, పరోక్షంగా రోగాల వ్యాప్తి కారణమవుతున్నాయని స్థానికులు అంటున్నారు.దోమల నివారణకు పాగింగ్ చేయడం, మురికి గుంతలలో ఏంటి లార్వాలను స్ప్రే చేయడం, ఫ్రైడే డ్రై డేలను పాటించడం విధిగా చేయవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందని స్థానికులు అంటున్నారు.

## పెద్ద నష్టం చేసిన పెద వాగు ప్రాజెక్టు



- వరదల్లో చనిపోయిన పశువులు,ధ్వంసం అయిన ఇల్లు



వేలేరుపాడు,పెన్ పవర్,జులై 19 :తెలంగాణ ప్రాంతంలో గుమ్మడివల్లి వద్ద నిర్మించిన పెదవాగు ప్రాజెక్టు ఏపీ లోని వేలేరుపాడు మండలాన్ని కుదిపేసస్తుంది.గురువారం ప్రాజెక్టులోకి ఊహించని విధంగా వరద నీరు వచ్చి చేరుతుండటంతో అధికారులు అప్రమత్తం కాలేకపోయారు.గేట్లు ఎత్తినా గాని డ్యామ్ పైనుంచి వరద పొంగిందంటే ఏమాత్రం వరద వచ్చి ఉంటుందో అర్థం చేసుకోవచ్చు.ఏ క్షణమైనా డ్యామ్ కట్ట తెగిపోయే ప్రమాదం పొంచి ఉండటంతో ప్రజలను అలెర్ట్ చేసిన సమయం సరిపోలేదు. గురువారం సుమారు ఏడు గంటల ప్రాంతంలో కట్ట తెగిపోయే సరికి చీకటి సమయం కావటంతో ప్రజలకు దిక్కుతోచని పరిస్థితి ఎదురైంది.గుళ్ళయి,అల్లూరి నగర్, కోయ మాధవరం,వడ్డేపల్లి,ఊట గుంపు,పాత పూచిరెలా,కమ్మరి గూడెం,మద్దిగట్ల,వసంత వాడ గుమ్మడివల్లి,కొత్తూరు వంటి గ్రామాలలో ఆస్తి నష్టం వాటిల్లింది.కట్టేసిన పశువులు చనిపోయాయి.మేకలు,గేదెలు వరదల్లో కొట్టుకుపోయాయి.వాహనాలు ఇల్లు నేలమట్టం అయ్యాయి.గోదావరి వరదలు వచ్చినప్పుడు తరచుగా నష్టం చూస్తుంటాం కానీ,అంతకంటే ముందే ప్రాజెక్టు రూపంలో నష్టం జరగటం ప్రజలను తీవ్రంగా కలచివేస్తుంది.వరదలు వచ్చినప్పుడు పునరావాస కేంద్రాలకు వెళ్ళటం అధికారులు వచ్చి భరోసా ఇవ్వటం,నేతలు వచ్చి హామీలు ఇవ్వటం పరిపాటిగా మారింది.శాశ్వత పరిష్కారం కోసం ఆర్ అండ్ ఆర్ పరిహారం ఇచ్చి సొంత గృహాలకు పంపించుట జరగటం లేదు.విస్తారంగా కురుస్తున్న వర్షాలతో మరో వరద గోదావరి రూపంలో రాబోతుంది.నిర్వాసితుల్లో చైతన్యం లేనప్పుడు వరదల్లో నేతల హామీలు మూటలా మారటం జరుగుతూనే ఉంటుంది.

## ముంపు ప్రాంతాల్లో పర్యటించిన ఎమ్మెల్యే ముప్పిడి





తాళ్ళపూడి, పెన్ పవర్, జులై 19:మండలంలోని తిరుగుడుమెట్ట, అన్నదేవరపేట గ్రామాల్లో కొవ్వాడ కాలువ, మలకపల్లి, పెద్దేవం పలు గ్రామాల్లో తుఫాన్ కారణంగా దెబ్బతిన్న పంట పొలాలు, నీటమునిగిన రోడ్లు, కాలువలు, వాగులు పరిశీలించిన కొవ్వూరు నియోజకవర్గ ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు. తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ నేపథ్యంలో వర్షా కాలంలో కొవ్వాడ కాలువ ముంపుతో ప్రతి ఏటా ఇబ్బంది పడుతున్న కాలువ చుట్టుప్రక్కల రైతులకు సమస్యను పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటానని ఎమ్మెల్యే ముప్పిడి వేంకటేశ్వరరావు హామీ ఇచ్చారు. అలాగే అన్నదేవరపేటలో వినాయకుని గుడి దగ్గర వంతెన నిర్మాణం చేస్తే వర్షా కాలంలో రైతుల రాకపోకలు సులభం అవుతుందని స్థానిక నాయకులు, రైతులు చెప్పగా దానికి అంగీకారం తెలిపి నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కొవ్వాడ కాలువ వచ్చి వంతెన లేక చిట్యాల మీదుగా అన్నదేవరపేట వచ్చే రైతుల పొలాలను చూసి రైతులను పరామర్శించి తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ కొవ్వూరు నియోజకవర్గ యువనేత

అల్లూరి విక్రమాదిత్య, పలు శాఖల అధికారులు, రైతులు, మండలంలోని ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాన రహదారుల్లో ఫ్లెక్సీలు నిషేధం

- ఫ్లెక్సీ ఫ్రీ రోడ్స్' దిశగా అడుగులు
- 21 లోపు గా తొలగించాలి
- కమిషనర్ వెంకటరావు ఆదేశం



కాకినాడ.పెన్ పవర్ జులై 19 :కాకినాడ నగర సుందరీకరణ, ప్రమాదాల నివారణ, ట్రాఫిక్ సమస్యలను దృష్టిలో ఉంచుకొని దశల వారీ కార్యాచరణలో భాగంగా నగరంలోని ముఖ్య ప్రాంతాలలో ఫ్లెక్సీలు, హోర్డింగులు బ్యానర్లను నిషేధిస్తున్నట్లు నగరపాలక సంస్థ కమిషనర్ జె వెంకటరావు తెలిపారు.నగరపాలక సంస్థ ప్రత్యేక అధికారి, కలెక్టర్ షాన్ మోహన్ సగిలి ఆదేశాల మేరకు నిర్దేశించిన ప్రాంతాలను ఫ్లెక్సీ ఫ్రీ రోడ్స్ గా తీర్చిదిద్దుతామన్నారు. ఇందుకు సంబంధించిన కార్యాచరణ పై శుక్రవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో సంబంధిత అధికారులతో కమిషనర్ చర్చించి వివరాలను వెల్లడించారు. తొలుత భానుగుడి నుంచి కలెక్టరేట్ సమీపంలోని ఇంద్రపాలెం అంబేద్కర్ విగ్రహం వరకు ఫ్లెక్సీ ఫ్రీ రోడ్ గా ప్రకటించి ఆచరణలో అమలులోకి తీసుకొచ్చామన్నారు. తొలి విడత సక్సెస్ కావడంతో రెండో విడత సంస్కరణలలో భాగంగా ఇప్పుడు తాజాగా సర్పవరం జంక్షన్ నుంచి భానుగుడి, టూ టౌన్ సెంటర్ నుంచి మెయిన్ రోడ్ జగన్నాథపురం వంతెన, కోకిల సెంటర్ నుంచి వన్ టౌన్ పోలీస్ స్టేషన్( సినిమా రోడ్డు) ప్రాంతాలలో కూడా వీటిని నిషేధిస్తున్నామన్నారు. వాహన చోదకులు పాదచారుల సౌకర్యార్థం తీసుకున్న ఈ నిర్ణయానికి అనుగుణంగా నిర్దేశించిన ఫ్లెక్సీ ఫ్రీ రోడ్ ప్రాంతంలో అనుమతి లేకుండా ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలు, బ్యానర్లు,హోల్డింగ్ లను 21వ తేదీ ఆదివారం లోపుగా స్వచ్ఛందంగా తొలగించుకోవాలని కమిషనర్ సంబంధిత సంస్థలకు సూచించారు. లేనిపక్షంలో ఈనెల 22 వ తేదీ నుంచి నగరపాలక సంస్థ తరఫున సదరు అనుమతి లేని బ్యానర్లు, హోర్డింగ్లు, ఫ్లెక్సీలు, తొలగించి అందుకు అయ్యే ఖర్చును సంబంధిత వర్గాల నుంచి వసూలు చేస్తామని స్పష్టం చేశారు. నగర సుందరీకరణ, ట్రాఫిక్ ఒత్తిడి నియంత్రణ, భారీవర్షాలు, గాలుల సమయంలో ప్రమాదాలు జరగకుండా ఉండేందుకు తీసుకున్న ఈ నిర్ణయానికి సంబంధిత వర్గాలన్నీ సహకరించాలని కమిషనర్ కోరారు.

## తక్షణ చర్యలు చేపట్టిన కార్యదర్శి మోహన్ రావు



పెనుమంట్ర, పెన్ పవర్, జులై 19: అల్పపీడనం కారణంగా శుక్రవారం వర్షంతో పాటు ఈదురుగాలి వీయడంతో పలు గ్రామాల్లో విద్యుత్ స్తంభాలు నేల కోరిగాయి . ఈ సందర్భంలో గ్రామాల్లో విద్యుత్ అంతరాయం ఏర్పడింది. ముఖ్యంగా ఈదురు గాలులకు సోమరాజు ఇల్లింద్రపర్రు, వెలగల వారి పాలెం , నెగ్గిపూడి శివారు వనంపల్లి గ్రామాల్లో మధ్యాహ్నం వేసిన ఈదురుగాలులకు చెట్ల కొమ్మలు విద్యుత్ స్తంభాలపై పడడంతో విద్యుత్ స్తంభాలు విరిగాయి.సోమరాజు ఇల్లింద్రపర్రులో తమనంపూడి శ్రీనివాసరెడ్డి ఆవరణలో చెట్లు విద్యుత్ వైర్లపై పడడంతో సమీపంలో ఉన్న విద్యుత్ స్తంభం నేలకొరిగింది. ఈ విషయాన్ని తెలుసుకున్న పంచాయతీ సెక్రెటరీ ఎస్ మోహన్ రావు ఎలక్ట్రికల్ ఇన్చార్జి ఏఈ గూడూరు నాగరాజుకు సమాచారం అందించారు. అప్పటికే వనంపల్లిలో నెగ్గిపూడి ఇన్చార్జి పంచాయతీ కార్యదర్శి , వెలగల వారి పాలెం ఇంచార్జ్ పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లు గ్రామాల్లో విద్యుత్ స్తంభాలు నేలకొరిగడంతో చెట్లను తొలగించే ప్రయత్నంలో నిమగ్నమయ్యారు . గ్రామాల్లో విద్యుత్ అంతరాయం ఏర్పడింది.

# గెస్ట్ టీచర్స్ ని విధుల్లోకి తీసుకొని కాంట్రాక్ట్ టీచర్స్ గా నియమించాలి....

- సమగ్ర శిక్ష స్టేట్ సెక్రటరీ కి కేజీబీవీ గెస్ట్ టీచర్స్ వినతి



**ఎటపాక , పెన్ పవర్, జులై 19:** గత 6 సంవత్సరాలుగా గెస్ట్ టీచర్స్ గా పనిచేసిన తమను విధుల్లోకి తీసుకొని కాంట్రాక్ట్ టీచర్స్ గా నియమించాలని కోరుతూ సమగ్ర శిక్ష స్టేట్ సెక్రటరీ మధు సూధన్ కు ఎమ్మెల్సీ కె ఎస్ లక్ష్మణరావు ద్వారా కేజీబీవీ గెస్ట్ టీచర్స్ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ కసుర్బా గాంధీ బాలికా విద్యాలయాల నందు 2016నుండీ గెస్ట్ టీచర్స్ గాపనిచేస్తున్న తమ ను రెండు దఫాలుగా రంపచోడవరంలో, కాకినాడలో కౌన్సిలింగ్, సర్టిఫికెట్ వెరిఫికేషన్ చేసి డెమో క్లాస్ డిఇఓ సమక్షంలో తీసుకొని మా ప్రతిభను గుర్తించిన అదికారులు గెస్ట్ టీచర్స్ గా నియామకాలు జరిపారన్నారు. భవిషత్ లో కూడా మిములను కొనసాగిస్తామని హామీ ఇచ్చి, పై అధికారుల సమక్షంలో అప్పొయింట్ మెంట్ ఆర్డర్ ఇచ్చినారు అని అప్పటినుండి మేము రెగ్యులర్ సి ఆర్ టి టీచర్స్ తో సమానంగా నైట్ డ్యూటీ లు, సండే డ్యూటీలు, పండగ డ్యూటీలు, స్టడీ అవర్స్ డ్యూటీలు చేస్తూ మా సబ్జక్ట్ లలో 100శాతం పలితాలు తీసుకొచ్చాము అన్నారు. మాకు అవకాశం కల్పించకుండా అనుభవం లేనివారిని తీసుకొని ఎక్స్పిరియన్స్ వున్న మాకు అన్యాయంచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గెస్ట్ ఫ్యాకల్టీగా పనిచేస్తున్న తమను విధుల్లోకి తీసుకొని సిఆర్టిలు గా నియమించాలని కోరుతూ వినతిపత్రం ఇచ్చారు . దీనికి స్పందించిన అదికారులు ముంపు మండలాల కేవీబీవీ లొ పనిసేసే మీ డేటా తెప్పుంచి త్వరలో మీ సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. వినతీ పత్రం ఇచ్చిన వారిలో ఎటపాక సిపిఎం మండల కార్యదర్శి ఐ వి, ఎటపాక, కూనవరం, వీఆర్ పురం, వై రామవరం, గంగవరం కేజీబీవీ గెస్ట్ టీచర్స్ కుమారి, వనజ, చంద్రమ్మ, పద్మశ్రీ, శాంతి లత, రామలక్ష్మి, పద్మ, సీతమ్మ ,తదితరులు ఉన్నారు.

# స్త్రీ, శిశు సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తోంది: శ్రీధర్, దొరబాబు



**పోడూరు, పెన్ పవర్, జులై-19:** ఐసీడీఎస్ ఆధ్వర్యంలో అంగన్వాడీ కేంద్రాల ద్వారా స్త్రీ, శిశు సంక్షేమానికి ప్రభుత్వం ఎనలేని కృషి చేస్తుందని ఎంపీటీసీ సభ్యుడు మానేపల్లి శ్రీధర్, తెదేపా పాలకొల్లు నియోజకవర్గ సమన్వయకమిటీ సభ్యుడు దేవరపు దొరబాబు అన్నారు. పెనుమదంలో శుక్రవారం అంగన్వాడీ కేంద్రంలో గర్భిణులు, బాలింతలకు పౌష్టికాహారం అందజేశారు. కేంద్రాన్ని పరిశీలించి సరకులు నిల్వలను అంగన్వాడీ కార్యకర్తను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అందించి పౌష్టికాహారం నాణ్యతను గర్భిణులు, బాలింతలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా తెదేపా తంగెళ్ల సత్యనారాయణ మాట్లాడుతూ ఐదేళ్లలోపు చిన్నారులకు పూర్వ ప్రాథమిక విద్య ద్వారా చిన్నతనం నుంచి విద్యాబోధన అందిస్తున్నామన్నారు. గర్భిణులు, బాలింతలు, చిన్నారులు రక్తహీనత సమస్య తలెత్తకుండా పాలు, గుడ్లుతోపాటు పౌష్టికాహారం అందిస్తోందన్నారు. ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాలు బలోపేతానికి రూ.కోట్లు ఖర్చు చేస్తోందన్నారు. గర్భిణులు, బాలింతలు, చిన్నారులు ప్రభుత్వం పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# ధర్మాన్ని మించినది ఏది లేదు

సమరసత సేవా ఫౌండేషన్ రాష్ట్ర ధర్మ ప్రచారక్ ముద్దు సాయి రామ్






**కాకినాడ.పెన్ పవర్ జులై 19 :**ప్రపంచానికి శాంతిని,సుఖాన్ని అందించేది సనాతన ధర్మం ఒక్కటేనని దానిని మించినది మరొకటి లేదని సమరసత సేవా ఫౌండేషన్ రాష్ట్ర ధర్మ ప్రచారక్ ముద్దు సాయి రామ్ అన్నారు .

కాకినాడ ప్రతాప్ నగర్ జగన్మోహన సీతా రామాలయంలో జరిగిన నగర ధార్మిక జట్టు సభ్యుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మతాలు మనిషిని మృగాలుగా మారుస్తుంటే ధర్మం మాత్రం మనిషిలో ఉన్న మానవత్వాన్ని పెంచి మహానీయులుగా మారుస్తుందన్నారు.దేవాలయాలు ఆధారంగా ధర్మాన్ని ఆచరిస్తూ ఆద్యాత్మికతను పెంచుకోవాలని సూచించారు ఈ సమావేశంలో జిల్లా ధర్మ ప్రచారక్ పడాల రఘు, జిల్లా కన్వీనర్ ముద్దు జనార్ధన్, కాకినాడ ఖండ కన్వీనర్ మణి బాబు, ధర్మ ప్రచారక్ ఎ.శ్రీనువాస్,నగర్ కన్వీనర్ నాగేశ్వరరావు,మహిళా కన్వీనర్ సుభాషిణి దేవి, పెదపూడి మండల కన్వీనర్ కరెడ్ల చక్రి, రూరల్ సహా కన్వీనర్ కాద పట్టాభి,డివిజన్ కన్వీనర్ ఏడిద కృష్ణ వివిధ డివిజన్లు కన్వీనర్లు, సహ కన్వీనర్లు తదితరులు పాల్గొన్నారు.

# 9 వరద ముంపు మండలాలకు ప్రత్యేక అధికారులును నియమించిన





- జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్

**అమలాపురం పెన్ పవర్, స్టాఫ్ రిపోర్టర్, జూలై 19:**వరద సహాయక చర్యలు పర్యవేక్షణకు గాను 9 మండలాలకు జిల్లాస్థాయి అధికారులను ప్రత్యేక అధికారు లుగా నియమించడం జరిగిందని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ తెలిపారు. శుక్రవారం స్థానిక కలెక్ట రేట్ నందు ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ ప్రస్తు తం ధవళేశ్వరం వద్ద బ్యారేజ్ దిగువకు 2,80,000 క్యూసెక్కులు నీటిని విడుదల చేయడం జరుగు తుందని తెలిపారు. కోనసీమ జిల్లావ్యాప్తంగా 45 ఆవాసాలు ముంపుకు గురయ్యే అవకాశం ఉందని వీటిలో ప్రస్తుత నీటి ప్రవాహానికి అనుగుణంగా మూడు లంక గ్రామాలు ముంపు బారిన పడే అవకాశం ఉందన్నారు పది లక్షల క్యూసెక్కులు ప్రవాహం దిగువకు విడుదల చేసినప్పుడు ఆవాసాలు ముంపు బారిన పడే అవకాశం ఉందన్నారు. ముంపు బారిన పడిన గ్రామాలలోని ముంపు బాధితులను సురక్షితంగా బయట కు తీసుకుని వచ్చేందుకు గజ ఈత గాళ్లు బోట్లు, లైఫ్ జాకెట్లు సిద్ధం చేశామని తెలిపా రు జలవనుల శాఖ అధికారులు గౌతమి వశిష్ఠ వైనతేయి లకు సంబంధించి 386 కిలోమీటర్లు ఏటిగట్టును గండ్లు పడకుండా నిత్యం పర్య వేక్షించేలా ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. జిల్లా ప్రధాన కేంద్రం లో వరద సహాయక చర్యల నిమిత్తం కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు ఈనెల 20 వ తేదీ భారీ వర్షాలు గోదావరి వరదలు నేపథ్యంలో పాఠశాలలో సెలవు ప్రక టించడం జరిగిందన్నారు. భారీ వర్షాలు వరదలు సమాంతరంగా వస్తే ముంపు తీవ్రత పెరగవచ్చునని ఆయన స్పష్టం చేశారు. మేజర్ డ్రెస్లు కాలువలు స్లూయిస్ అవుట్ పాల్స్ లాక్ ల ద్వారా, వరద నీరు సవ్యంగా పారేలా మరమ్మత్తులు చేపట్టడం జరిగిందన్నారు. పి గన్నవరం ఐ పోలవరం అక్విడెట్లు ద్వారా వరద నీరు దిగువకు పారేలా చర్యలు తీసుకోవడం జరిగింద న్నారు. ముంపు బాధితుల తరలిం పుకు పేర్రి పాయింట్ల వద్ద లైఫ్ జాకెట్లు బోట్లను సిద్ధం చేశామ న్నారు ఒక జాతీయ విపత్తుల నిర్వహణ సంస్థ బృందాన్ని కూడా వరద సహాయక చర్యలు నిమిత్తం నియమించడం జరిగిందన్నారు ఇప్పటికే వరద సహాయక చర్యల నిమిత్తం జిల్లా స్థాయి అధికారులను నియమించి ముందస్తు సహాయక చర్యల కై మండలాలు కు పంపడం జరిగిందన్నారు


# మంత్రి కానీ ప్రజానీకంతో మమేకం

**హెూదా ఉన్నా సాధారణంగానే సామాన్యులతో మాటామంతి**



**పోడూరు, పెన్ పవర్, జులై- 19:** పాలకొల్లు నియోజకవర్గంలో బలమైన ప్రతిపక్ష పవనాలు వీచినా ఎదురులేని శాసనసభ్యుడిగా మూడుసార్లు ఎన్నికైన రాజకీయ ప్రస్థానం ఆయనది. అధికారంలో ఉన్నా ప్రతిపక్షాలు సైతం ప్రశ్నించలేని స్థాయి పాలన ఆయనది. శ్రీ పారిశుధ్యం అయినా. తాగు, సాగునీటి సమస్య అయినా ఇళ్ల కోసం పోరాటం అయినా. మహనీయులకు స్మారక సందర్భం అయినా.. సంప్రదాయాలను కాపాడడం అయినా. అభివృద్ధి అయినా పేదలను ఆదుకోవడం అయినా అన్నీ తానై 'నేనున్నానని 'మీకేం కాడంటూ' నియోజకవర్గంలో కులాలు, మతాలు, పార్టీలు, ప్రాంతాలకు అతీతంగా 'ఎదిగేకొద్దీ ఒదికే మహెూన్నత భావాలున్న నాయకుడు" రామానాయుడు. శాసనసభ్యుడైనా మంత్రి అయినా నిమిషం విశ్రమించక ప్రజాసమస్యల పరిష్కారంలో అడుగులు వేస్తున్న రాష్ట్ర జలవనరులశాఖ మంత్రి నిమ్మల రామానాయుడు శుక్రవారం ఉదయాన్నే విజయవాడ బయలు దేరారు. ఈ క్రమంలో మార్గమధ్యంలో నరసాపురంలోని డాక్టర్ బీఆర్. అంబేద్కర్ కూడలిలో రహదారి పక్కనే సాధారణ హెూటల్లో టిఫిన్ చేసి అక్కడున్న అందర్నీ ఆశ్చర్యపరిచారు. సాధారణ వ్యక్తిలా చేతితో గొడుగు పట్టుకుని స్వయంగా హెూటల్కు వెళ్లి అక్కడున్న సామాన్యులతో కలిసి తింటూ మాటామంతి, వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. తెలుగుదేశం, జనసేన, భారతీయ జనతా పార్టీల కూటమి ప్రభుత్వం పనితీరును అడిగి తెలుసుకున్నారు హెూటల్ యజమాని కాగితం వెంకటేశ్వరరావు సిబ్బందితోపాటు రహదారిపై వెళ్లే ప్రయాణికులు, స్థానికులు, చిరు వ్యాపారులను చిరునవ్వుతో ఆత్మీయంగా మంత్రి పలకరించారు.

# ప్రధాన రహదారుల్లో ఫ్లెక్సీలు నిషేధం



- ఫ్లెక్సీ ఫ్రీ రోడ్స్' దిశగా అడుగులు
- 21 లోపు గా తొలగించాలి
- కమిషనర్ వెంకటరావు ఆదేశం

**కాకినాడ.పెన్ పవర్ జులై 19 :**కాకినాడ నగర సుందరీకరణ, ప్రమాదాల నివారణ, ట్రాఫిక్ సమస్యలను దృష్టిలో ఉంచుకొని దశల వారీ కార్యాచరణలో భాగంగా నగరంలోని ముఖ్య ప్రాంతాలలో ఫ్లెక్సీలు, హెూర్డింగులు బ్యానర్లను నిషేధిస్తున్నట్లు నగరపాలక సంస్థ కమిషనర్ జే వెంకటరావు తెలిపారు.నగరపాలక సంస్థ ప్రత్యేక అధికారి, కలెక్టర్ షాన్ మోహన్ సగిలి ఆదేశాల మేరకు నిర్దేశించిన ప్రాంతాలను ఫ్లెక్సీ ఫ్రీ రోడ్స్ గా తీర్చిదిద్దుతామన్నారు. ఇందుకు సంబంధించిన కార్యాచరణ పై శుక్రవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో సంబంధిత అధికారులతో కమిషనర్ చర్చించి వివరాలను వెల్లడించారు. తొలుత భానుగుడి నుంచి కలెక్టరేట్ సమీపంలోని ఇంద్రపాలెం అంబేద్కర్ విగ్రహం వరకు ఫ్లెక్సీ ఫ్రీ రోడ్ గా ప్రకటించి ఆచరణలో అమలులోకి తీసుకొచ్చామన్నారు. తొలి విడత సక్సెస్ కావడంతో రెండో విడత సంస్కరణలలో భాగంగా ఇప్పుడు తాజాగా సర్పవరం జంక్షన్ నుంచి భానుగుడి, టూ టౌన్ సెంటర్ నుంచి మెయిన్ రోడ్ జగన్నాధపురం వంతెన, కోకిల సెంటర్ నుంచి వన్ టౌన్ పోలీస్ స్టేషన్( సినిమా రోడ్డు) ప్రాంతాలలో కూడా వీటిని నిషేధిస్తున్నామన్నారు. వాహన చోదకులు పాదచారుల సౌకర్యార్థం తీసుకున్న ఈ నిర్ణయానికి అనుగుణంగా నిర్దేశించిన ఫ్లెక్సీ ఫ్రీ రోడ్ ప్రాంతంలో అనుమతి లేకుండా ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలు, బ్యానర్లు,హెూల్డింగ్ లను 21వ తేదీ ఆదివారం లోపుగా స్వచ్ఛందంగా తొలగించుకోవాలని కమిషనర్ సంబంధిత సంస్థలకు సూచించారు. లేనిపక్షంలో ఈనెల 22 వ తేదీ నుంచి నగరపాలక సంస్థ తరపున సదరు అనుమతి లేని బ్యానర్లు, హెూర్డింగ్లు, ఫ్లెక్సీలు, తొలగించి అందుకు అయ్యే ఖర్చును సంబంధిత వర్గాల నుంచి వసూలు చేస్తామని స్పష్టం చేశారు. నగర సుందరీకరణ, ట్రాఫిక్ ఒత్తిడి నియంత్రణ, భారీవర్షాలు, గాలుల సమయంలో ప్రమాదాలు జరగకుండా ఉండేందుకు తీసుకున్న ఈ నిర్ణయానికి సంబంధిత వర్గాలన్నీ సహకరించాలని కమిషనర్ కోరారు.

# వెంకన్న ఆలయానికి వెళ్లే భక్తులకు శుభవార్త చెప్పిన ఆలయ ఈవో బి. కిషోర్ కుమార్





**ఆత్రేయపురం పెన్ పవర్ జూలై 19:** ఏడువారాల వెంకన్న దర్శనానికి వెళ్లే భక్తులకు శుభవార్త చెప్పిన ఆలయ అధికారులు అల్పపీడనం కారణంగా ఎడతెరిపు లేకుండా కురుస్తున్న వర్షాలకు పరిసరాలన్నీ జల నిర్బంధం అవడంతో శనివారం ఆలయాలకు వచ్చే భక్తులకు దేవస్థానం 12 ఉచిత ఆటోలు భక్తుల సౌకర్యార్థం రాకపోకలకు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. దూర ప్రాంతంలో నుండి వచ్చు భక్తులు దేవాలయము ఆవరణలో ఉన్నటువంటి ఏటిగట్టు ప్రాంతము బురద ఎక్కువగా ఉండడం వలన వాహనముల జారీ పోవడంతో కొత్త పార్కింగ్ నందు నీరు నిల్వ ఉండడం వలన మీ యొక్క వాహనములు అక్కడ నిలుపు దల చేయడానికి ఇబ్బందికరంగా ఉండడంతో దూర ప్రాంతంలో వారు పార్కింగ్ వేరే ప్రదేశంలో ఏర్పాటు చేసుకొని ఆటోల ద్వారా ఆలయానికి విచ్చేయవలసిందిగా ఆలయ కార్యనిర్వాహణాధికారి భూపతి రాజు వెంకట సత్య కిషోర్ కుమార్ తెలిపారు.

# పెనుమదం 14 శెట్టిబలిజ సంఘాల అధ్యక్షుడిగా తంగెళ్ల నియామకం

తంగెళ్లను అభినందించిన మంత్రి నిమ్మల, మాజీ ఎమ్మెల్సీ అంగర



**పోడూరు, పెన్ పవర్, జూలై,19:** పోడూరు మండలం పెనుమదం గ్రామంలోని 14 శెట్టిబలిజ సంఘాలకు నూతన అధ్యక్షుడిగా సొసైటీ మాజీ అధ్యక్షుడు తంగెళ్ల సత్యనారాయణను సంఘాల సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గతంలో తంగెళ్ల సత్యనారాయణ శెట్టిబలిజ సంఘంలో అనేక కీలక పదవులు నిర్వహించారు. శెట్టిబలిజ సంఘం అభివృద్ధికి విశేషంగా కృషి చేశారు. ఆయన సేవా తత్వం, నిరాడంబరత, సమస్యల పరిష్కారంలో చొరవ, గ్రామస్తులను ఆదుకోవడంలో చిత్తశుద్ధి తదితర సుగుణాలను గ్రామస్తులు గుర్తించి గ్రామంలోని అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. శుక్రవారం ఉదయం రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, మాజీ ఎమ్మెల్సీ అంగ రామ్మోహన్ లను ఆయన గ్రామంలోని ముఖ్య నాయకులతో కలసి మర్యాదపూర్వకంగా కలిశారు. దీంతో నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన తంగెళ్ల సత్యనారాయణ ను శాలువా కప్పి పూలమాలతో అభినందించారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు, మిత్రులు పాల్గొన్నారు.

# ఆగర్రులో ఉచిత గర్భకోశ చికిత్స శిబిరం



**ఆగర్రు(పోడూరు), పెన్ పవర్, జులై-19:** పాలకొల్లు మండలం ఆగర్రులో శుక్రవారం గోపాలమిత్ర రాష్ట్ర గోకులమిషన్ ఆర్.జి.ఎం, పశు గణాభివృద్ధి సంస్థ, పశుసంవర్ధకశాల సంయుక్త ఆధ్వర్యంలో సర్పంచి సాక గంగారత్నం అధ్యక్షతన పశువైద్యాధికారి పి. వరప్రసాద్ సమక్షంలో ఉచిత గర్భకోశ చికిత్స శిబిరం నిర్వహించారు. పశువులకు గర్భకోశ వ్యాధి నిర్ధారణ చేసి అవసరమైన వైద్యం అందించారు. మందులు అందజేశారు. ఈ సందర్భంగా డీడీ జవహర్ హుస్సేన్, ఏడీ జి. మల్లేశ్వరరావు మాట్లాడుతూ పశుపోషణలో పాడి రైతులు తీసుకోవాల్సిన జాగ్రతలు, సలహాలు, సూచనలు వివరించారు. వర్షాకాలం పశువులకు మేత, సంరక్షణ విషయంలో జాగ్రత్తలు తెలియజేశారు. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు సక్రమించే వ్యాధులు, నివారణ, పాటించాల్సిన మెళకువలపై సూచనలు, సలహాలు అందించారు. కార్యక్రమంలో వైద్యులు ఎస్.మహేష్కుమా ర్, జేసురత్నం, పి. సైమన్, కలిదిండి శ్రీనివాసరావు, రాచమల్ల మీరయ్య, పులిదిండి మధు, కాకిలేటి రామారావు, తదితరులు పాల్గొన్నారు.

# ఆజాద్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్లాస్టిక్ వినియోగం పై విధ్యార్ధులకు అవగాహన కార్యక్రమం.




**అమలాపురం టౌన్ పెన్ పవర్ జూలై 19:**ఆజాద్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విత్తన బంతుల తయారీ పై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగినది. శుక్రవారం అమలాపురంలోని సర్ సివి రామన్ పాఠశాలలో విద్యార్థులకు విత్తన బంతుల ఆవశ్యకత, తయారీ విధానము, విత్తన బంతులు వెదజల్లు విధానము లపై నిర్వాహకులు అమలాపురం లయన్స్ ఇంటర్నేషనల్ అధ్యక్షులు రవణం వేణుగోపాల్ అధ్యక్షతన ఆజాద్ ఫౌండేషన్ సభ్యులు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రపంచంలో కార్బన్ ఉద్గారాలు పెరిగిపోతున్న సమయంలో చెట్ల యొక్క ఆవశ్యకతను విద్యార్థులకు తెలియజేసి భూమీద మహా అరణ్యాలు తరిగిపోయాయని దీని వల్ల ప్రపంచవ్యాప్తంగా అనేక ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని తెలియజేశారు. అడవులలో జంతువులకు పక్షులకు ఆహారం లేక మైదాన ప్రాంతాలకు వచ్చి పలు ఇబ్బందులకు గురవుతున్నాయని పిల్లలకు వివరించారు. అదేవిధంగా జీవ వైవిద్యాన్ని కాపాడుకోవాల్సిన ఆవశ్యకతపై వారికి తెలియజేశారు. వేసవి కాలంలో మన ఇంట్లో తిన్న పనస, నేరేడు, బత్తాయి, మామిడి, సపోటా, నిమ్మ, రేగు, చింత ఖర్జూరం ఇలా ఎన్నో రకాల ఫలాల విత్తనాలను జాగ్రత్తపరిచి వాటిని విత్తన బంతులుగా తయారుచేసి అటవీ ప్రాంతాలలో వెదజల్లాలని పిల్లలకు వివరించారు. పిల్లల భవిష్యత్తు బాగుండాలంటే గాలి, నీరు, ఆహారం చాలా ముఖ్యమని తెలియజేశారు. కేవలం వృక్షాల వల్లనే ఈ మూడు లభిస్తాయి. అని కాబట్టి పర్యావరణాన్ని కాపాడుకోవాల్సిన ఆవశ్యకత పిల్లలపై ఎక్కువగా ఉన్నదని వారికి వివరించారు. మైదాన ప్రాంతాలలో అనేక అవసరాల కోసం చెట్లను నరికి వేయడం ఎక్కడైనా ఆపాలని దీనికి పిల్లలు అవసరం అయితే ఆజాద్ ఫౌండేషన్ సహకారం తీసుకోవాలని ఫౌండేషన్ సభ్యులు తెలియజేశారు. మట్టి లో కొద్దిగా కంపోస్టు స్వల్ప మోతాదులో బొగ్గు కలిపి వాటి మధ్యలో విత్తనాన్ని ఉంచి బంతిలా తయారుచేసి అనంతరం బంతి పగిలిపోకుండా స్వల్పంగా నూనె రాసి నీడన ఆరబెట్టి విత్తన బంతులు తయారు చేయాలని విపులంగా తెలియజేశారు. విద్యార్థులందరికీ చేత విత్తన బంతులు తయారు చేయించారు. అదేవిధంగా సులభంగా విత్తన బంతులు విద్యార్థులు తయారు చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు విత్తన బంతులు తయారు చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. అదేవిధంగా పాలిథిన్ కవర్ల వినియోగాన్ని మానివేసి గుడ్డ సంచులను వినియోగిస్తామని విద్యార్థులు తెలియజేశారు. పర్యావరణ హితం తో మెలుగుతామని ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా విత్తన బంతుల ఆవశ్యకతపై అమలాపురంలోని అన్ని పాఠశాలలు కళాశాలలో అవగాహన సదస్సులు నిర్వహిస్తామని ఆజాద్ ఫౌండేషన్ అధ్యక్షుడు యల్లమిల్లి నాగ సుధా కొండబాబు తెలియజేశారు. సర్ సివి రామన్ స్కూల్ నిర్వాహకులు రవణం వేణుగోపాల్ ప్రిన్సిపాల్ ఆజాద్ ఫౌండేషన్ కార్యదర్శి శర్మ ఆకెళ్ల బుజ్జి కుడిపూడి శాంతి కోసం ఆకొండి పవన్ చింతపల్లి చిన్న,జక్కం జయకృష్ణ మరియు ఆజాద్ ఫౌండేషన్ సభ్యులు మరియు స్కూల్ సిబ్బంది పాల్గొన్నారు.

## నక్కలకాలువ, ముంపు పొలాలను తహశీల్దార్ పరిశీలన



**పోడూరు, పెన్ పవర్, జులై-19:** పోడూరు మండలం వద్దిపర్రు నక్కలకాలువ, ముంపు వరి పొలాలను పోడూరు తహశీల్దార్ బీవీవీ. మురళీకృష్ణ శుక్రవారం సిబ్బందితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ కొద్దిరోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు గోదావరి పోటు కారణంగా నక్కలకాలువ, తాడేరు కాలువలు ఉధృతంగా ప్రవహిస్తాయన్నారు. నీరు ప్రవాహానికి తూడు, గుర్రపుడెక్క అడ్డుకాకుండా పొలాలు ముంపునకు గురయ్యే ప్రమాదం ఉందన్నారు. పల్లపుప్రాంతాలు ముంపునకు గురికాకుండా చూడాలన్నారు. స్థానికంగా ఇబ్బందులు ఉంటే వెంటనే సమాచారం తెలియజేయాలని రెవెన్యూ, వ్యవసాయ, పంచాయతీ అధికారులు, సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో సర్పంచి వడ్లపాటి రాజేంద్రప్రసాద్, ఎంపీటీసీ సభ్యురాలు విప్పర్తి శారద, ఎంపీటీసీ మాజీ సభ్యుడు శీలం శ్రీనివాసరావు(వాసు), పితాని శ్రీను, గుడాల వెంకట రమణ, పితాని పిచ్చిబాబు, రైతులు, వీఆర్వో కుమార్, సిబ్బంది, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## అధిక వర్షాలు వరదలపై అప్రమత్తం గా వుండాలి.-కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ .



**మండపేట. పెన్ పవర్. జూలై 19 :** భారీ వర్షాలు, గోదావరి వరద నేపథ్యంలో డాక్టర్ బి అర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ డాక్టర్ మహేష్ కుమార్ శుక్రవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. మండపేట తహసిల్దార్ కార్యలయం లో తహసిల్దార్ సురేష్ కుమార్ నేతృత్వంలోని మండలస్థాయి అధికారులు ఈ సమావేశం లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండపేట మండలం లో భారీ వర్షం కురిసిన నేపథ్యంలో చేపట్టాల్సిన చర్యలు వివరించారు. అలాగే గోదావరి పరివాహక మండలాల్లో అవసరమైతే ఇక్కడి సిబ్బంది వెళ్ళేలా అందుబాటు లో వుండాలని కలెక్టర్ ఆదేశించారు. 24 గంటలు అధికారులు సహాయక చర్యలు తీసుకోవాలని కోరారు. గ్రామాల్లో పారిశుధ్యం నిర్వహణ పై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఎంపీడీఓ శ్రీదేవి నీ ఆదేశించారు. ఇప్పటికే చేపట్టిన పనులు కార్యాచరణ ను ఇఓ పి ఆర్డి అయిదం రాజు వివరించారు. ఎక్కడైనా విద్యుత్ వైరులు, స్తంభాలు నేలకొరిగితే వెంటనే చర్యలు తీసుకోవాలని విద్యుత్ అధికారులను ఆదేశించారు. వెంటనే విద్యుత్ పునరుద్ధరించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. రహదారి పై చెట్లు పడితే తక్షణమే అర్ అండ్ బి అధికారులు వాటిని తొలగించే కార్యక్రమం యుద్ధప్రాతిపదికన చేపట్టి రాక పోకలు కు అంతరాయం కలగకుండా చూడాలని కలక్టర్ ఆదేశించారు. ఈ సమావేశం లో రెవెన్యూ సిబ్బంది, వీ ఆర్ వో లు, మండల స్థాయి వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ముంపున బారిన పంట పొలాలను పరిశీలన : ఏఓ నాగరాజు



**పెనుమంట్ర(ఆచంట), పెన్ పవర్,జులై 19,:** గత రెండు రోజులుగా కురుస్తున్న అధిక వర్షాలకు నారుమడులు ముంపు బారిన పడినట్లు ఏఓ నాగరాజు తెలిపారు. వరి నారుమడులను, చేలను ఆచంట, ఆచంట వేమవరం, పెనుమంచిలి మరియు వల్లూరు గ్రామాలలో శుక్రవారం పరిశీలించారు .ఆచంట మండలంలో 10200 ఎకరాలకు గాను సుమారుగా 4200 ఎకరాలు ఊడ్పులు పూర్తయినట్లు తెలిపారు. సుమారుగా 60 ఎకరాలకు సంబంధించిన నారుమడులు , 350 ఎకరాలు ఊడ్చిన వరిచేలు ముంపు బారిన పడినట్లుగా గుర్తించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమం లో వ్యవసాయ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలోని పాఠశాలలకు సెలవు. ప్రకటించిన కలెక్టర్

**అమలాపురం, పెన్ పవర్, స్టాఫ్ రిపోర్టర్, జూలై 19:** వర్షాల కారణంగా శనివారం జిల్లాలోని అన్ని పాఠశాలలకు సెలవు ప్రకటిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్ తెలిపారు. ఆదివారం యధావిధిగా సెలవు కాబట్టి సోమవారం నాటికి వర్షాలు తీవ్రతరం గా ఉన్నట్లయితే సోమవారం కూడా సెలవు ప్రకటిస్తామని ఆయన తెలిపారు



## ముందు జాగ్రత్త చర్యలు పండంటి బిడ్డకు జన్మ నిచ్చాయి.




**వేలేరుపాడు,పెన్ పవర్,జులై 19 :** వరద ప్రాంతాల్లో ఏలూరు జిల్లా కలెక్టర్ కె.వెట్రి సెల్వి పర్యటన చేసి ముందస్తు సూచనలు చేశారు. బాలింతలు గర్భిణీ స్త్రీలను చిన్న పిల్లలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని ఆదేశించారు. ముందస్తు చర్యల్లో భాగంగా వైద్యశాఖ ఆధ్వర్యంలో పెద్దవాగు పరివాహక ప్రాంతంలో ముంపుకు గురైన రామవరం గ్రామానికి చెందిన గర్భిణీ స్త్రీ ని కలెక్టర్ సూచనలతో వేలేరుపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించగా శిశువుకు జన్మనిచ్చింది. పిహెచ్ సి వైద్యురాలు డా. అగత, ఎఎన్ఎం ఎస్తేరు మాట్లాడుతూ,తల్లిబిడ్డ క్షేమంగా ఉన్నారని వారు తెలిపారు.

## ప్రజల భాగస్వామ్యంతో ప్రతి అభివృద్ధి పనిని చేపడతాం:ఎమ్మెల్యే బండారు




### -అధికారులందరూ ప్రజలకి జవాబుదారీతనంతో సేవలు అందించండి

**కొత్తపేట,పెన్ పవర్ జూలై19:**మండలం ప్రజా పరిషత్ కార్యాలయంలో శుక్రవారం ఎంపీపీ మార్గాన గంగాధర్ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈసమావేశంలో ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా బండారు మాట్లాడుతూ కొత్తపేట మండలంలో ప్రజలందరికీ జవాబుదారీతనంతో అధికారులు తమ సేవలు అందించాలని చూచిస్తూ వివిధ శాఖల అధికారులు వారి వారి శాఖలకు సంబంధించిన ప్రగతిని వివరించారు. మరికొన్ని రోజులు పాటు భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ ఇప్పటికే హెచ్చరించడం జరిగిందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, డయేరియా వంటి వ్యాధులు ప్రభలకుండా నియంత్రణే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటుందన్నారు. ముందుగానే అప్రమత్తమై డయేరియా కేసులు నమోదు కాకుండా కార్యాచరణతో వైద్య సిబ్బంది ఇంటింటికి వెళ్లి ప్రజల ఆరోగ్యం తెలుసుకోవడం వారికి తగు జాగ్రత్తలు సూచనలు అందించడంతోపాటు జింక్, ఓఆర్ఎస్ మందులు అందించాలని ఆదేశించారు. గ్రామాలే దేశానికి పట్టుకొమ్మలు అనే నానుడిని బలంగా నమ్మి స్థానిక సంస్థల బలోపేతానికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అధిక మొత్తంలో గ్రామ పంచాయతీలకు నిధులను కేటాయిస్తున్నారని, జల్ జీవన్ నిధులు పక్కదారి పట్టడంతో ఆ పనులు మందకొడిగా సాగుతున్నాయని, ఇకపై ప్రతి ఇంటికి రక్షిత మంచినీటి అందించే దిశగా జల జీవన్ పథకం పనులను పూర్తి చేస్తామని అన్నారు. గ్రామ మండల స్థాయి అధికారులు బాధ్యతగా తమ విధులు నిర్వహించి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని తెలిపారు. గ్రామాల్లో ముఖ్యంగా త్రాగునీరు, డ్రైన్, పారిశుధ్యం పై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టి తమ విధులు నిర్వర్తించాలని ఆదేశించారు. ఇకపై ప్రజల భాగస్వామ్యంతో ప్రతి అభివృద్ధి పనిని చేపట్టనున్నట్లు వెల్లడించారు. అలాగే గత ఐదేళ్లుగా నిధులు లేమితో సతమతమవుతున్న గ్రామపంచాయతీలు ఎన్డీఏ ప్రభుత్వం ఆదేశాలతో ఇక నుండి మండల, గ్రామస్థాయికి సీనరేజ్ నిధులుతో అభివృద్ధి పనులు పరిగెడతాయని అన్నారు. అలాగే ప్రజలకు ఏ కష్టం వచ్చినా తన క్యాంపు కార్యాలయంలో కలిసి తమ సమస్యలు చెప్పవచ్చునని బండారు అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి జి రమాదేవి, వైస్ ఎంపీపీ బండారు సత్య మంగతాయారు, దంగేటి వెంకట నాగమణి ,ఎంపీడీవో కందుల వాణి, తాసిల్దార్, పలు శాఖల అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## వరదల సమయంలో తీసుకోవలసిన జాగ్రతల పై దిశ నిర్దేశం



● అధికారులు,నాయకులతో ఐటిడిఏ పి ఓ కావూరి చైతన్య సమావేశం



**కూనవరం,పెన్ పవర్, జూలై19.**వరదల సమయంలో ప్రజలకు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యల్లో భాగంగా తహశీల్దార్ కార్యాలయం నందు చింతూరు ఐటిడిఏ పిఓ కావూరి చైతన్య మండల స్థాయి అధికారులు,ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోవు గోదావరి,శబరి వరదలను దృష్టిలో పెట్టుకుని తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలను చేపట్టవలసిన సహాయక చర్యలను, పునరావాస కేంద్రాల నిర్వహణ మొదలగు అంశములపై సమీక్షా సమావేశం నిర్వహించి దిశా నిర్దేశం చేశారు. అనంతరం శబరి బ్రిడ్జి పై నుండి గోదావరి, శబరి వరదను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పాయం రంగమ్మ,జడ్పి టి సి గుజ్జా విజయ,వైస్ ఎంపీపీ బండారు సాంబశివరావు,సర్పంచ్ లు హేమంత్,అభిరామ్,తహీల్దార్ మురలీకృష్ణ,స్థానిక ఎస్ఐ కె శ్రీనివాస్,ఎంపిడిఓ ఏ లక్ష్మీ రెడ్డి, ఈఓఆర్డీ మరియు గ్రామ రెవిన్యూ అధికారులు,పంచాయతీ కార్యదర్శులు రాజకీయ ప్రతి నిధులు పాల్గొన్నారు.

## ఐఖ్యమత్యంతో సర్వ మతాలు ఉండాలి: క్రైస్తవ జెఎసి



**రావులపాలెం పెన్ పవర్ జులై 19:**హిందూ,ముస్లిం,క్రైస్తవులు అందరూ ఐఖ్యమత్యంతో మెలగాలనే ద్రుఢ సంకల్పంతో కొత్తపేట నియోజకవర్గ క్రైస్తవ జాయింట్ యాక్షన్ కమిటీ పనిచేస్తుందని
రావులపాలెం లిటిల్ ఫ్లాక్ లూథరన్ చర్చ్ సిఆర్,చైర్మన్ రెవ కప్పల వరప్రసాద్ అన్నారు. శుక్రవారం లిటిల్ ఫ్లాక్ లూథరన్ చర్చ్ లో కప్పల వరప్రసాద్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అత్యవసర సమావేశంలో జెఎసి అధ్యక్షుడు ఎన్ డేవిడ్ రాజ్, కొత్తపేట నియోజకవర్గం క్రైస్తవ జాయింట్ యాక్షన్ కమిటీ సభ్యులు కప్పల వరప్రసాద్ మాట్లాడుతూ గత శనివారం రావులపాలెం,ఊబలంక మధ్యగల రోడ్డులో బ్రదర్ సత్యా ఆధ్వర్యంలో క్రైస్తవ సువార్త ప్రకటించడం జరిగిందని,ఈ క్రమంలో హిందూ మత సామ్రాస్యం దెబ్బతిన్న కారణం చేత సువార్త ఏర్పాటుచేసిన బ్రదర్ సత్యని వివరణ కోరటం జరిగిందని,రెండవ శనివారం సందర్భంగా సెలవు దినం కావడంతో ఏర్పాటు చేసిన సువార్త మాత్రమే తప్ప ఉద్దేశ్యపూర్వకంగా చేసినది కాదని కొత్తపేట నియోజకవర్గ జెఎసి కి స్థానిక సంఘ నాయకులకు గానీ క్రైస్తవ సంఘాలకు గాని ఏ విధమైన సంబంధం లేదని అయన తెలిపారు. తెలియక నావల్ల జరిగినదని ఈ విషయమై ఇకముందు ఎన్నడూ హిందూమత సంప్రదాయాలకు ఏ విధమైన ఆటంకం కలగకుండా ఇలాంటివి జరగకుండా జాగ్రత్తలు తీసుకుంటామని మతసార్వస్యానికి విఘాతం కలగకుండా ఎవరి మనోభావాలను కించపరచకుండా గౌరవించేటట్లు మెలగాలని కొత్తపేట నియోజకవర్గంలో ఉన్న నాలుగు మండలాల ఉన్న క్రైస్తవులకు పిలుపునిచ్చారు.

రానున్న కాలంలో మనందరం హిందూ, ముస్లిం క్రైస్తవులందరూ భారత పౌరులుగా అన్నదమ్ములుగా మెలుగుతూ ఒకరికి ఒకరు అభ్యంతరకరంగా కాకుండా, సామరస్యంగా కలిసిమెలిసి ఉండుటకు సహకరించవలసిందిగా కోరారు.

ఈ సమావేశంలో జెఎసి ప్రెసిడెంట్ -రెవ.ఎన్ డేవిడ్ రాజ్ వైస్ ప్రెసిడెంట్ డా.ఎమ్ విలియండాసన్న
సెక్రెటరీ,బిషప్ అడపా ప్రసాద్,జా. సెక్రటరీ.బండి కాంత రాజ్, ట్రెజరర్. వై. ఆనంద రాజ్, కన్వీనర్. యస్. సుదర్శన్,కె. బర్నబాస్, కె. డామియాన్ ఇశ్రాయేలు,%ం% ఎలిషారాజ్, ఆర్. అరుణ్ కుమార్
డి. సామ్యూల్, ఎం. ఏదిద్య దేవదాస్, బ్రదర్ సత్య తదితరులు పాల్గొన్నారు.

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, H.NO: 38-4-216, Maharani street, Marripalem, Visakhapatnam, Andhrapradesh-530018, Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS, H.NO: 38-4-216, Maharani street, Marripalem, Visakhapatnam, Andhrapradesh-530018, And Published at Flat No: F5 C/o M.Ramesh kumar,1st Floor, Prasanthi Appt,Sriram Nagar, Station Road, Bhanugudi, Kakinda, East Godavari -533003, Andhra Pradesh, Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2017/73154, e-mail:penpower9@gmail.com

# ఈదరపల్లి గ్రామంలో గ్రామసభ లో రసాభాస

- గ్రామస్తులు అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పలేకపోయిన అధికారులు







**అమలాపురం రూరల్, పెన్ పవర్, జులై, 19:** ఈదరపల్లి గ్రామంలో ఉపాధి హామీ పథకం అధికారులు శుక్రవారం గ్రామసభ నిర్వహించారు. వారిని స్థానికులు అడిగిన ప్రశ్నలకు జవాబు చెప్పలేకపోయారు. వారిని అడిగితే మాకు అధికారులు ఇచ్చిన లెటర్లు తప్పించి దాంట్లో ఉన్నాయి చెప్పడం వరకే ఏ గ్రాంట్లు వచ్చాయి ఏమి రాలేదు అనేది మాకు తెలియదు అని తడబడ్డారు అని స్థానికులు అంటున్నారు. గత ప్రభుత్వం లో వీళ్ల చేసిన పనులు ఇప్పుడు ఒక్కొక్కటి బయట పడుతున్నాయి. ఈదరపల్లి గ్రామంలో వైయస్సార్ క్లినిక్ రెండు ఉన్నాయి. గ్రామంలో డ్రైన్లు వేసాను అంటున్నారు ఎక్కడ వేశారు అని అడిగితే సమాధానం చెప్పలేకపోయారు అని స్థానికులు అంటున్నారు. సచివాలయానికి ఎంత గ్రాంట్ వచ్చింది అని అడిగితే అది చెప్పలేకపోయారు. గత ప్రభుత్వం లో ఈదరపల్లిలో చేసిన వర్క్స్ నిమిత్తం అమౌంటు ఎంత పడ్డదో అడిగితే ఏమో మాకు తెలియదు అని చెప్తున్నారు. ఈ గ్రామసభ ఎందుకు పెట్టారో ఎవరికి అర్థం కావట్లేదు అని గ్రామస్తులు అంటున్నారు. ఈ కార్యక్రమంలో. గ్రామ వైస్ ప్రెసిడెంట్ పోలిశెట్టి వీరబాబు, ఎంపీటీసీ అడపా సత్తిబాబు,గ్రామ తెలుగుదేశం కమిటీ జనసేన కురస గోవిందు, మల్లవరపు ప్రసాదు, కొప్పుల నాగమనస, గోసంగి ఆనందరావు, చింతపల్లి చిన్న,మోహన్ ఉన్నారు.

# పిచ్చిమొక్కలు తొలగింపు, వర్షపునీరు మళ్లింపు



**పోడూరు, పెన్ పవర్, జుల-19:** కొద్దిరోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు రహదారులు చిద్రం అవుతున్నాయి. రహదారి పక్కనే పిచ్చిమొక్కలు పెరిగి రహదారులను కప్పేస్తున్నాయి. ఈ క్రమంలో పోడూరు మండలం వద్దిపర్రులో శుక్రవారం సర్పంచి వడ్డపాటి రాజేంద్రప్రసాద్ పిచ్చిమొక్కలను తొలగించి రహదారిపై చేరిన నీటిని మళ్లించారు. చింతలగరువు నుంచి కొంబట్లపాలెం వెళ్లే రహదారిలో కోనేరుగట్టు వద్ద రహదారిపైకి వర్షపు నీరు చేరింది. స్థానికుల ఫిర్యాదుతో స్పందించి సర్పంచి రాజేంద్రప్రసాద్ హుటాహుటీన జేసీబీ యంత్రంతో గోతుల్లో నిలిచిన నీటిని మళ్లించారు. దీనితోపాటు దట్టంగా పెరిగిన పిచ్చిమొక్కలను తొలగించారు. దీంతో స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ మాజీ సభ్యుడు శీలం శ్రీనివాసరావు(వాసు), పితాని శ్రీను, గుడాల వెంకట రమణ, పితాని పిచ్చిబాబు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# కౌలు రైతులందరికీ కౌలుకార్డులు అందించాలి: కౌలురైతు సంఘం

- భూ యజమాని సంతకం లేకుండానే కార్డులు జారీ చేయాలంటూ ఎమ్మెల్యేకు వినతి
- ఎస్సీ, బీసీలతోపాటు అగ్రవర్ణాలవారికి కౌర్డులందించి పథకాలను వర్తింపుజేయాలి



**కొమ్ముచిక్కాల(పోడూరు), పెన్ పవర్, జులై-19:** కౌలురైతులందరకీ కౌలుకార్డులను అందించాలని కౌలురైతు సంఘం జిల్లా అధ్యక్షుడు కె.సుబ్బరాజు డిమాండ్ చేశారు. ఈ మేరకు స్థానిక ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ పార్టీ కార్యాలయంలో శుక్రవారం మర్యాధపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కౌలు రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కేతా గోపాలన్ మాట్లాడుతూ భూ యజమాని సంతకం తప్పనిసరి చేయడంతో అర్హులైన కౌలురైతులకు గుర్తింపుకార్డులు అందని పరిస్థితి నెలకొందన్నారు. దీంతో ప్రభుత్వం పథకాలను అమలు చేసిన కౌలురైతులకు ప్రయోజనం చేకూరడం లేదని వాపోయారు. జారీ చేసే తాత్కాలికంగా గుర్తింపుకార్డులను యజమాని సంతకం అవసరమని మెలిక పెట్టడం ఎందుకని ప్రశ్నించారు. అనుభవం కలిగి రైతు ఇబ్బందులు తెలిసిన నాయకులుగా ప్రాముఖ్యత ఉన్న తమరు షరతును మినహాయించి కౌలు రైతులందరికీ కార్డులను అందించాలని ఎమ్మెల్యే పితాని సత్యనారాయణను కోరారు. సానుకూలంగా స్పందించిన ఆయన వ్యవసాయశాఖ మంత్రి, ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు ఎస్ వెంకటేశ్వరరావు, ఉపాధ్యక్షులు బొంతు శ్రీను, నేతల నాగేశ్వరరావు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు కడప బాలజీ, షేక్ బాద్ షా తదితరులు పాల్గొన్నారు.

# అధికారులంతా సమన్వయంతో పని చేయాలి





- మండల సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే నెహ్రూ

**జగ్గంపేట, పెన్ పవర్, జూలై 19:** స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో జగ్గంపేట మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ అత్తులూరి నాగబాబు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వ్యవసాయ, విద్య, రెవెన్యూ, పంచాయతీరాజ్, పశు సంవర్ధక, ఇరిగేషన్, వైద్య, గృహ నిర్మాణ, ఉపాధి హామీ, ఏపీ ట్రాన్స్ కో, ఏలేరు, వెలుగు, పుష్కర, సాంఘిక సంక్షేమ, మత్స్య, రహదారులు తదితర శాఖలు అధికారులు జరిగిన అభివృద్ధి కార్యక్రమాలపై వివరణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నెహ్రూ అధికారులంతా సమన్వయంతో పని చేయాలన్నారు. మండలాన్ని అభివృద్ధి పథంలో నడిపించడానికి కృషి చేయాలని అధికారులకు సూచించారు. ప్రతి ఒక్కరూ అలసత్వాన్ని వీడి ఎమ్మెల్యేగా ఉన్న తనను ఉపయోగించుకుని మండల సమగ్ర అభివృద్ధికి పాటుపడాలని కోరారు. తాను నాలుగు హామీలతో ఎన్నికల్లో గెలిచానని ఈ హామీలు నెరవేర్చడానికి సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి ఒమ్మి బిందు మాధవి, ఎంపీడీవో వసంత్ కుమార్, జగ్గంపేట ఎస్సై బలరాం , మండలంలోని వివిధ గ్రామాల సర్పంచ్ లు, ఎంపీటీసీలు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రమాద భరితం. వంతెన ప్రయాణం.

## రక్షణ గోడ నిర్మించాలని వినతి.



**మండపేట.పెన్ పవర్.జులై 19 :** మండపేట మండలం తాపేశ్వరం హై స్కూల్ నుంచి పాలతోడు పాకలకు వెళ్లే మార్గంలో ఉన్న కాలిబాట వంతెన పరిస్థితి ప్రమాద భరితంగా వుంది. రక్షణ గోడ లేకపోవడం తో ప్రమాదాలు చోటు చేసుకునే అవకాశం ఉంది. నిత్యం పాఠశాల విద్యార్థులు ఈ కాలిబాట వంతెన నుండే రాకపోకలు సాగించవలసి ఉంటుంది. ఏమాత్రం ఏమరపాటుగా ఉన్న అంతే సంగతులు.సంబంధిత అధికారుల నిర్లక్ష్యం విద్యార్థుల పాలిట శాపం గా మారింది. తక్షణమే అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని రక్షణ గోడ నిర్మించాలని విద్యార్థులు తల్లిదండ్రులు విజ్ఞప్తి చేశారు.

# పలు అంశాలపై ఆంద్రా ఆటో వాలా యూనియన్ సమావేశం .

**అమలాపురం టౌన్ పెన్ పవర్ జూలై 19:** ఆంధ్ర ఆటోవాలా యూనియన్ అమలాపురం జెడ్పీ బాలుర ఉన్నత పాఠశాల యూనిట్ కమిటీ సమావేశం అమలాపురం ఏఐటీయూసీ కార్యాలయంలో నెల్లి వెంకటేశ్వరరావు అధ్యక్షతన శుక్రవారం సమావేశం జరిగింది.

ఈ సమావేశంలో ఎజెండాగా హైస్కూల్ యూనిట్ సభ్యులు పచ్చి మాలు వెంటరమణ మాకే మంధులపై యూనియన్ కమిటీ మోపిన అభియోగాల పైన సమీక్ష , యూనియన్ నిర్మాణం అంశంపై , అదేవిధంగా గ్రామదేవత శ్రీ సుబ్బాయమ్మ అమ్మ వారి ఉత్సవాలు నేపథ్యం పై జరిగింది .ఈ సమావేశానికి ఎఐటియుసి ఉమ్మడి తూర్పుగోదావరి అధ్యక్షులు కామ్రేడ్ కె.సత్తిబాబు ముఖ్య అతిథిగా హాజరై ఆయన మాట్లాడుతూ పశ్చిమాల వెంకట్రావు మాకే మధు లు తమపై ఒత్తిడి తెచ్చే విధంగా కమిటీ సభ్యులు వ్యవహరిస్తున్నారని, ఇది కేవలం ఒక సామాజిక వర్గం కార్మికులు పైన కక్ష సాధింపు చర్యలు గా ఉన్నాయి అని వీటిని నివారించడానికి జిల్లా అధ్యక్షుడు వాసం శెట్టి సత్తిరాజు, ఊటాల వెంకటేష్ లు కృషి చేయనందన నేను డిపార్ట్మెంట్ పరిధిలో పరిష్కారం లభిస్తుందని వెళ్లి కంప్లంట్ ఇచ్చినామని పేర్కొన్నారు.వెంకటేష్ మాట్లాడుతూ ఇటు వంటి అంశాలను జిల్లా అధ్యక్షుడు ముందుకు తీసుకు వెళ్లినా సరైన పరిష్కారం లబించ నందన పరి స్థితి దిగజారిందని పేర్కొన్నారు. అదేవిధంగా

జిల్లా ఆర్థిక కార్యదర్శి కామ్రేడ్ మోకా శ్రీనివాసరావు మాట్లా డుతూ బహిష్కరణ అనేది అసాంఘిక చర్యలు క్రిందకు వస్తుంది అని ఏదైనా క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని కమిటీ భావిస్తే ట్రేడ్ యూనియన్ పద్ధతుల్లో ఉండాలని వివరించారు అది కాకపోయినా తాత్కాలిక కమిటీ దీర్ఘకాలం కొనసాగటం వలన ఈ పరిస్థితులు తలెత్తయని వెంటనే నిర్మాణం చేపట్టి నూతన కమిటీ వేయాలని కోరారు.

శ్రీ సుబ్బాలమ్మ అమ్మవారి జాతర కార్యక్రమం నిర్వహణకు ఒక కమిటీ వేసి ఆ కమిటీ నిర్వహణలో జాతర జరగడం లేదనే అంశాలపై యూనియన్ కమిటీ సహాయ సహకారాలు అందించిందని తన కుమార్తె అనారోగ్యం కారణంగా తాను పెద్దగా దృష్టి పెట్టలేక పోయామని హై స్కూల్ యూనిట్ ఇంచార్జ్ రాయుడు ప్రసాద్ తెలియజేశారు. అదేవిధంగా ఎఐటియుసి ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షుడు

ఆటో యూనియన్ వ్యవస్థాపక అధ్యక్షుడు కామ్రేడ్ కె.సత్తిబాబు సాదారణ పేద వర్గానికి చెందిన ఆటో ఓనర్ కమ్ డ్రైవర్లు కు చెందిన యూనియన్ నెలల తరబడి వృత్తి నిరాకరణ లాంటి పనిష్మెంట్ వలన కార్మికుడు తీవ్ర వొత్తిడి కి లోను అవుతారని అదీ మరలా పునరావృతం అయితే కార్మికుడు సహనం కోల్పోతారని,పచ్చిమాల వెంకట్రావు,మాకే మధుల విషయం లో కమిటీ పరులు దాటి వ్యవహరించింది అని చెప్పడానికి చింతిస్తున్నాని అన్నారు.పచ్చిమాల వెంకట్రావు,మాకే మధు ఇరువురు పైన వృత్తి నిషేధం ఎత్తివేతకు ఆదేశించారు. కార్మికులుపై బహిష్కరణ లు చేయరాదని ఇకపై ఆంధ్ర ఆటో వాలా యూనియన్ జిల్లా వ్యాప్తంగా ఇటువంటి చవకబారు పనులకు స్వస్తి చెప్పాలని పిలుపునిచ్చారు. ఎవరైనా ఇటువంటి చర్యల పాల్పడితే యూనియన్ కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.అమలాపురం పట్టణ కమిటీ లేక పోవడం చేత నిర్మాణం కొరకు కార్యక్రమం తీసుకుని 9 యూనిట్ లో జనరల్ బాడీ సమావేశం జరిపి నూతన కమిటీ లు వేసుకొని తద్వారా పట్నం కమిటీ ఎన్నిక నిర్వహించి నూతన బాడీ ఏర్పాటు చేయాలని కార్యక్రమం ఇచ్చారు. మనం ఏదైతే చర్చించి పరిష్కారం చేసుకుంటామని అధికారులకు అభ్యర్థించిన దాని ప్రకారం సంబంధించిన అధికారిని కలిసి సమస్య పరిష్కారింకున్నమని తెలిపాలని సూచించారు. కార్మిక ఐక్యతను చాటినందుకు

పచ్చిమాల వెంకటరమణ, మాకే మధులకు సత్తిబాబు అభినందనలు తెలియజేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ఆటో రిక్షా కార్మికు లు ఆదాయం రోజు రోజుకు దిగ జారుతున్న పరిస్థితి పైన ఉచిత బస్సు ప్రయాణం ఆటో కార్మికులపై ప్రభావం చూపుతుందని కార్మికులు నాయకులు దృష్టికి తీసుకొని వచ్చారు.ఈ సందర్భంగా కామ్రేడ్ సత్తిబాబు ఆంధ్ర ఆటో వాలా యూనియన్ జిల్లా కమిటీ వేసి చేర్చించి భవిష్యత్తు కార్యాచరణ ప్రణాళిక రూపొందించుకోవాలని, అయితే ప్రభుత్వం ఆర్థిక స్థితిగతులు ఆశాజనకంగా లేవని కనుక అందరూ దీర్ఘకాలిక లక్ష్యం వైపు నడవాలని చూపించించారు. ఆంధ్ర ఆటోవాలా యూనియన్ జిల్లా అధ్యక్షుడు వాసం శెట్టి సత్తిరాజు ప్రధాన కార్యదర్శి ఊటాల వెంకటేష్ ఆర్థిక కార్యదర్శి కామ్రేడ్ మోకా శ్రీనివాసరావు, కార్యదర్శి వర్గ సభ్యులు నెల్లూరి తాతాజీ లు. హైస్కూల్ యూనిట్ కమిటీ సభ్యులు రాయుడు ప్రసాద్ నెల్లి వెంకటేశ్వరరావు, బొర్రా సుబ్బా రావు, వాచర్ల సూరిబాబు చెల్లూరి తాతాజీ, వీర వెంకట సత్యనారాయణ, బొమ్మ పణీంద్ర లు. గుర్రం బళ్ళు సెంటర్ కమిటీ సభ్యులు, మాజీ పట్టణ కమిటీ అధ్యక్షులు దొమ్మేటి రామకృష్ణ లు హాజరై చర్చలో పాల్గొన్నారు.

# అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా



**- ఎస్పీ విక్రాంత్ పాటిల్**

**పెద్దాపురం, పెన్ పవర్, జులై 19:** అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా ఉంచనున్నట్లు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ అన్నారు. స్థానిక పోలీస్ స్టేషన్ ను ఆయన శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా పోలీస్ స్టేషన్ ఆవరణను పరిశీలించి అసహనం వ్యక్తం చేశారు. పోలీస్ స్టేషన్ ఇలాగేనా నిర్వహించేది. కొంచం కూడా బాధ్యత లేదా అంటూ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం స్థానిక విలేఖరులతో ఆయన మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ సేవలు ఏవిధంగా అందుతున్నాయి, కేసులకు సంబంధించి విచారణ ఏవిధంగా జరుగుతుంది అనే విషయాలపై చర్చించినట్లు పేర్కొన్నారు. ఇకపై తరచూ పోలీస్ స్టేషన్ తనిఖీ చేయడం జరుగుతుందన్నారు. రోడ్డు ప్రమాదాలు, గంజాయి నియంత్రణ, బహిరంగ ప్రదేశాల్లో మద్యపానం, ర్యాష్ డ్రైవింగ్ తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించడం జరుగుతుందన్నారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. అనంతరం కార్యాలయ రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ కె. లతాకుమారి, సీఐ వై. రవికుమార్, ఎస్ఐ వెలుగుల సురేష్, తదితరులు పాల్గొన్నారు..

# అధిక వర్షాలకు వరిలో యాజమాన్య పద్ధతులు



**పెద్దాపురం, పెన్ పవర్, జూలై 19 :** ప్రస్తుతం అల్పపీడనం ప్రభావంతో కురుస్తున్న అధిక వర్షాలకు వివిధ దశలలో ఉన్న వరి పంట ముంపునకు గురి అవుతుందని ఏరువాక కేంద్రం తూర్పుగోదావరి జిల్లా ఏరువాక కేంద్రం కోఆర్డినేటర్ డాక్టర్ చల్లా వెంకట నరసింహారావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ తూర్పుగోదావరి జిల్లాలో ఈనెలలో ఇంతవరకు సరాసరి 252.1 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదయ్యిందని, కాగా 18వ తారీకున ఒక్క రోజే 102.2 మిల్లీమీటర్ల వర్షం కురిసిందన్నారు. ఇంతవరకు జిల్లాలో 48,605 హెక్టార్లలో వరి నాట్లు పూర్తి కాగా, 8,420 హెక్టార్లలో పంట పాక్షికంగా, కొన్ని చోట్ల పూర్తిగా మునిగినట్లు సమాచారం అందిందన్నారు. అయితే 2,3 రోజుల వరకు వర్షం రాకపోతే, వరి చేలో నీరు బయటకు పోతుంది. కాని పక్షంలో యాజమాన్య పద్ధతులు చేపట్టాలని ఏరువాక కేంద్రం శాస్త్రవేత్తలు సూచిస్తున్నారు.

**ప్రస్తుత పంట దశ**

జూన్ నెలలో విత్తిన పొలాలు పిలకల దశలో, జులైలో విత్తిన పొలాలు నారుమడి దశలో, నేరుగా విత్తిన పొలాలు మొలక దశ నుంచి మొక్క దశలో ఉన్నాయి. జిల్లాలో 68 శాతం మేర నాట్లు పూర్తి అయ్యాయి. నారు మడి దశలో కొద్ది విస్తీర్ణంలోనే ఉంది.

**యాజమాన్యం**

**నారు మడి దశ :** వర్షాలకు నారుమడిలో విత్తనం చల్లిన 2-3 రోజుల వయసులో 3 రోజుల కన్నా ఎక్కువ నీట మునిగితే మొలక శాతం గణనీయంగా తగ్గుతుంది. వీలైనంత త్వరగా నీరు బయటకు తీసి వేయాలి. విత్తిన 7 నుంచి 30 రోజుల మధ్య నారు 5 రోజుల కన్నా ఎక్కువ మునిగితే నారు దెబ్బతినే అవకాశం ఉంది. ఎంటియూ 1232 రకం విత్తిన 15 నుంచి 70 రోజుల వరకు ముంపును తట్టుకుంటుంది. మునిగిన నారు మడిలో నుంచి 5 రోజుల లోపు నీరు పూర్తిగా బయటకు తీసి వేసిన తర్వాత, 5 సెంట్ల నారుమడికి 1 కిలో యూరియా ం 1 కిలో పోటాష్ వేసుకోవాలి. 1గ్రా కార్బెన్డిజిమ్ లేదా 2 గ్రా కార్బెన్డిజిమ్ ం మాంకోజెబ్ పిచికారీ చేయాలి.

**పిలకల దశ**

పిలకల దశలో సాధారణ రకాలు 5 రోజుల వరకు నీట మునిగినా బతికే అవకాశం ఉంది. ముంపును తట్టుకునే రకాలైన ఎంటియూటీయూ 1223, ఎంటియూ 1064, పిల్ఎఎ 1100 రకాలు 1140, ఎంటియూ 1172, వారం రోజుల పాటు ముంపును తట్టుకుంటాయి. అలాగే ఆకులు పైకి కనిపిస్తూ, నీరు నిలబడే మధ్యస్థ ముంపుకు గురై అయ్యే పల్లపు ప్రాంతాలలో ముంపును తట్టుకుంటాయి మరియు ఎంటియూ 1232 రకం 10-12 రోజుల పాటు తాత్కాలిక ముంపును తట్టుకుంటుంది.

పిలకలు దశలో వరి పంట మునిగితే నీరు బయటకు పోయిన తరువాత, ఎకరానికి 20 కిలోల యూరియాం 20 కిలోల పోటాష్ అదనంగా వేసుకోవాలి. 1 గ్రా కార్బెన్డిజిమ్ లేదా 2 గ్రా కార్బెన్డిజిమ్ ం మాంకోజెబ్ పిచికారీ చేయాలి.

**వరి రకాలు**

జులైలో వెదజల్లడానికి, మధ్యకాలిక రకాలు ఎంటియు 1210, ఎంటియు 1239, ఎంటియు 1280, ఎంటియు 1321, ఎంటియు 1295, ఎంటియు 1212, ఎంటియు 1232, ఎంటియు 1140, ఎంటియు 1155 ముంపు ప్రాంతాల్లో ఎంటియు 1064, ఎంటియు 1140, ఎంటియు 1232బీ మెరకల్లో ఊడ్చడానికి ఎంటియు 1190, ఎంటియు 1271 అనువైనవి. ఆగస్ట్ నెలలో స్వల్పకాలిక రకాలు ఎంటియు 1273, ఎంటియు 1156, ఎంటియు 1153, ఎంటియు 1121 అనువైనవి.